
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



Reg.No : AMC/NTR/DCO/2024/03
BHAVANI MUTUALLY AIDED COOPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED
(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే గుర్తింపబడిన సంస్థ)
మీ పొదుపుకు... మీ రాబడి... బంగారు భవిష్యత్తు కోసం
చిన్న డిపాజిట్ ... పెద్ద రాబడి ...
Plot No. 71, Road No.3, P&T New Colony No.2, VIJAYAWADA - 520 008. Ph : 0866 2489456, M : 898 575 3456.



| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 46 | ది. 19-5-2026 | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 46 | Date : 19-5-2026 | Tuesday | Pages : 8 | Rs.1/- |


## నక్సలిజం రహిత సమాజాన్ని నిర్మించడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం

- కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా
- తెలంగాణను నక్సల్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దిన పోలీస్ అధికారులను సన్మానించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా



**ఛత్తీస్‌గఢ్,మే 18 (వార్తాప్రభ) :** దేశాన్ని పట్టి పీడిస్తున్న వామపక్ష తీవ్రవాదానికి ముగింపు పలికి, నక్సలిజం రహిత సమాజాన్ని నిర్మించడమే కేంద్ర ప్రభుత్వ సంకల్పమని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. చతిస్గడ్ లోని జగదల్పూర్ లో సోమవారం నాడు తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల లో మావోయిస్టుల నిర్మూలనకు కృషి చేసిన పోలీస్ అధికారులను సన్మానించారు .తెలంగాణ రాష్ట్రంలో నక్సలిజాన్ని సమూలంగా అణచివేసి, రాష్ట్రాన్ని నక్సల్స్ రహితంగా తీర్చిదిద్దడంలో ప్రతిభ కనబరిచిన తెలంగాణ పోలీస్ ఉన్నతాధికారులను సన్మానించారు. ప్రత్యేకించి తెలంగాణ రాష్ట్రంను ప్రస్తావించారు. ఈ సందర్భంగా తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సివి ఆనంద్, రాష్ట్ర భద్రతా సలహాదారు మరియు మాజీ డిజిపి బి.శివధర్ రెడ్డి, డీజీపీ ఆపరేషన్స్ (ఆక్టోపస్ ఛ గ్రేహౌండ్స్) అనిల్ కుమార్, మల్కాజ్‌గిరి కమిషనర్ ఛ మాజీ ఎస్ఐబీ ఐజీపీ సుమతితో పాటు ఆమె నేతృత్వంలోని ఎస్ఐబీ బృందాన్ని అమిత్ షా సత్కరించి, వారి విశేష సేవలను అభినందించారు.ఈ సందర్భంగా హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. జనవరి 2024లో ఒక అంతర్గత సమావేశంలో 31 మార్చి 2026 నాటికి దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా తుడిచిపెట్టాలని తాము కాలపరిమితిని నిర్దేశించుకున్నట్లు వెల్లడించారు. “మేం ఈ నిర్ణయం తీసుకున్నప్పుడు చాలామంది ప్రైవేట్ చర్చల్లో ఇది సాధ్యం కాదంటూ సందేహాలు వ్యక్తం చేశారు. కానీ మేం స్పష్టమైన ప్రణాళికతో, పక్కా వ్యూహంతో ముందుకు సాగాం. మా దంతేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో ఈ రోజు బస్తర్ ప్రాంతాన్ని నక్సల్స్ రహితంగా ప్రకటించడం ఎంతో సంతోషంగా ఉంది” అని అమిత్ షా పేర్కొన్నారు.ఛత్తీస్‌గఢ్ ఇప్పుడు నక్సలిజం మహమ్మారి నుంచి విముక్తి పొందిందని, వామపక్ష తీవ్రవాదానికి వ్యతిరేకంగా సాగిన సుదీర్ఘ పోరాటంలో ఇదొక చారిత్రాత్మక మైలురాయి అని ఆయన కొనియాడారు. 1970వ దశకం నుంచి 31 మార్చి 2026 వరకు దాదాపు మూడు తరాల పాటు దేశ ప్రజలు నక్సలిజం అనే ఒక పీడకలను చవిచూశారని అమిత్ షా ఆవేదన వ్యక్తం చేశారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో తీవ్ర రక్తపాతం, అభివృద్ధి నిలిచిపోవడం, యువత భవిష్యత్తు అంధకారమవ్వడం వంటి పరిస్థితులు ఉండేవని గుర్తుచేశారు. నక్సలిజం నిర్మూలన పోరాటంలో దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాలకు చెందిన జవాన్లు ప్రాణత్యాగం చేశారని, వారి బలిదానాల వల్లే నేడు ఈ విజయం సాధ్యమైందని హోం మంత్రి అన్నారు. నక్సలిజం కేవలం ఒక ప్రాంతానికి పరిమితమైన సమస్య కాదని, తన సొంత రాష్ట్రమైన గుజరాత్‌తో పాటు దేశవ్యాప్తంగా దీనిపై ఆందోళన ఉండేదన్నారు. ఒక జీవిత కాలంలో సాధించలేమనుకున్న అసాధ్యమైన లక్ష్యాన్ని, భద్రతా దళాల సమన్వయం మరియు పట్టుదలతో సాకారం చేశామని అమిత్ షా హర్షం వ్యక్తం చేశారు.

## ఇరిగేషన్ క్యాలెండర్ లో మరో 11 ప్రాజెక్టులకు ప్రాధాన్యత

### -జలవనరుల శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం

**అమరావతి,మే 18 (వార్తాప్రభ) :** ఇరిగేషన్ క్యాలెండర్ ప్రకారం ప్రాజెక్టుల నిర్మాణం, శంకుస్థాపనలు చేపట్టేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ప్రాధాన్యతా క్రమంలో ఈ ప్రాజెక్టులను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఇటీవల జరిగిన కలెక్టర్ల కాన్ఫరెన్సులో 25 ఇరిగేషన్ ప్రాజెక్టులతో ఇరిగేషన్ క్యాలెండర్ ను సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈ క్రమంలో సోమవారం రాష్ట్ర సచివాలయంలో పోలవరం సహా రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్షించారు. దీంట్లో భాగంగా ఇరిగేషన్ క్యాలెండర్ అంశంపై చర్చించారు. గతంలో ప్రకటించిన ప్రాజెక్టులు కాకుండా...ప్రాధాన్యత కలిగిన మరో 11 ప్రాజెక్టుల పనులు కూడా చేపట్టాలని సీఎం అధికారులకు స్పష్టం చేశారు. ఆ మేరకు ఆ 11 ప్రాజెక్టులను ఇరిగేషన్ క్యాలెండరులో చేర్చాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, సివిల్ వర్క్స్ వంటి వాటికి ఎలాంటి నిధుల కొరత లేకుండా చూడాలని ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ అధికారులను సూచించారు. గతంలో ప్రకటించిన 25...సమీక్షలో ప్రకటించిన 11 ప్రాజెక్టులను ప్రాధాన్యతా ప్రాజెక్టులుగా తీసుకుని ప్రకటించిన ఇరిగేషన్ క్యాలెండర్ కు అనుగుణంగా పనులు చేపట్టాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

**నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా పోలవరం పనులు ..** సమీక్షా సమావేశం సందర్భంగా పోలవరం సహా వివిధ సాగు నీటి ప్రాజెక్టుల పనుల పురోగతిని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. పోలవరం ప్రాజెక్టులో సివిల్ వర్క్స్ 88 శాతం పూర్తి అయ్యాయని అధికారులు వెల్లడించారు. భూసేకరణ 93 శాతం పూర్తైందని...నిర్వాసితుల తరలింపు 45 శాతం పూర్తి అయ్యిందని చెప్పారు. ఈ ఏడాది ఏప్రిల్ 2వ తేదీ నాటికి డయాఫ్రాం వాల్ నిర్మాణం పూర్తి చేశామని తెలిపారు. ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్ గ్యాప్ 1, 2 పనులు 2027 మార్చి 31 నాటికి పూర్తి అవుతాయని ఇరిగేషన్ అధికారులు వెల్లడించారు. పోలవరం కుడి కాలువను అనుసంధానించే ట్విన్ టన్నెల్స్ పనులు 85 శాతం పూర్తయ్యాయని అధికారులు చెప్పారు. ఎడమ కాలువ అప్రోచ్ ఛానల్, హెడ్ రెగ్యులేటర్, ఇరిగేషన్ టన్నెల్ పనులను చేపడుతున్నట్టు వెల్లడించారు. పోలవరం



ప్రాజెక్టుతో పాటు.. వివిధ ప్రాజెక్టుల పురోగతిని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. హంద్రినీవా ఫేజ్ 1 లో భాగంగా కాలువల వెడల్పు 92 శాతం పూర్తి అయ్యిందని అధికారులు చెప్పారు. ఫేజ్ 2 కుప్పం-పుంగనూరు కాలువల లైనింగ్ 85 శాతం పనులు పూర్తయ్యాయని వివరించారు. మల్యాల లిఫ్ట్ నుంచి రాయలసీమ ప్రాంతానికి తొలిసారిగా 52 టీఎంసీల నీటిని తరలించామని చెప్పారు. మొత్తంగా 432 చెరువులు పూర్తిగా నింపామని వెల్లడించారు. జూన్ 2024 నుంచి ఇప్పటి వరకూ రూ.2123 కోట్లు వ్యయం చేశామని అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...“ప్రతీ నెలా పోలవరం పనుల పురోగతిపై సమీక్షిస్తాను. ఈసీఆర్ఎఫ్ డ్యామ్ గ్యాప్-1,2 పనులు చెప్పిన సమయానికి పూర్తి చేయాల్సిందే. ఈ ఏడాది జూలై నెల నుంచి పురుషోత్తపట్నం ఎత్తిపోతల ద్వారా ఎడమ కాలువ నుంచి నీరు అందివ్వాలి. ఎడమకాలువ నీరు మేఘాద్రిగడ్డకు పోలవరం జలాలు తీసుకువెళ్లాక అక్కడి నుంచి వంశధార-నాగావళి-చంపావతి వరకూ నీరు వెళ్లేలా చూడాలి. మేఘాద్రి గడ్డ నుంచి చంపావతి లింక్ కు ఎంత వ్యయం అవుతుందో అధ్యయనం చేయాలి. పోలవరం ఆర్ అండ్ ఆర్ ప్రాజెక్టు నిర్వాసితులకు పరిహారం అందించే విషయంలో చట్టప్రకారం ముందుకు వెళ్లాలి. 2027 ఏప్రిల్ నాటికి నిర్వాసితుల తరలింపును పూర్తి చేయాలి. ఎలాంటి వివాదాలు లేకుండా ఆర్ అండ్ ఆర్ వేగంగా పూర్తి కావాలి. పోలవరం స్పిల్ వే దిగువన ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి. బెస్ట్ టూరిజం ప్రాంతంగా పోలవరం ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం కావాలి.”అని సీఎం సూచించారు.

**వెలిగొండకు హై ప్రయార్టీ..** “వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ జూలై నాటికి పూర్తి కావాలి. హెడ్ వర్క్స్, కాలువలు, డిస్ట్రిబ్యూటరీలు, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, భూసేకరణ లాంటి పనుల కోసం ఇంకా రూ. 2019 కోట్లు అవసరం. టీబీఎంను తొలగించి అడ్డంకులు లేకుండా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి. పుంగనూరు, కుప్పం బ్రాంచ్ కెనాల్ బ్యాలెన్సు పనులు వేగంగా పూర్తి కావాలి. అడవిపల్లి, శ్రీనివాసపురం నుంచి నీవా కాలువ ద్వారా చిత్తూరుకు నీరు వెళ్లేలా చర్యలు తీసుకోవాలి. హంద్రీ నుంచి నీవా వరకూ నీళ్లు తీసుకెళ్లేలా ప్రాధాన్యతగా తీసుకుని పనులు పూర్తి కావాలి. నీళ్లు చూస్తే ప్రజల్లో ఓ నమ్మకం వస్తుంది. మైదుకూరు, మడకశిర లాంటి చివరి ప్రాంతాలకు నీళ్లు వెళ్లాలి. నీవాకు ఈ ఏడాది నీరు ఇచ్చేలా లక్ష్యం పెట్టుకోవాలి. కల్యాణి డ్యామ్ నీవా బ్రాంచ్ కెనాల్ ద్వారా మూలపల్లి చెరువుకు నీరు ఇచ్చేలా చర్యలు చేపట్టాలి. చింతలపూడి ఎత్తిపోతల ప్రాజెక్టు కాలువ పనులు వచ్చే ఏడాది జూలై నాటికి పూర్తి కావాలి. వరికెపుడిశెలను కూడా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి. ప్రతీ ప్రాజెక్టుకు సంబంధించిన ఇంపాక్ట్ స్టడీ చేయాలి. అంతరాష్ట్ర సమస్యలు లేకుండా ప్రాజెక్టులు పూర్తి చేసుకుందాం. నల్లమల సాగర్ ప్రాజెక్టు విషయమై కేంద్రంతో మాట్లాడదాం. గోదావరి-కావేరి అనుసంధానం పైనా కేంద్రంతో సంప్రదింపులు జరుపుదాం.”అని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

**ఖరీఫ్ కు నీరిచ్చే అంశంపై జలవనరుల శాఖకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం..** “ఎల్ నినో లాంటి పరిస్థితుల నేపథ్యంలో ముందస్తు అంచనాలను సిద్ధం చేసుకుంటూ పంటలు వేసేలా రైతులను సమాయత్తం చేయాలి. నెల్లూరు సాగు తీరును మార్చేలా చర్యలు తీసుకోవాలి. ఈసారి రెయిన్ ఫాల్ మైనస్ 3 శాతంగా ఉంది. భూగర్భ నీటి నిల్వలు 9.49 మీటర్లుగా ఉన్నాయి..గతేడాదితో పోలిస్తే 0.5 మీటర్లు ఎక్కువ ఉంది. ప్రస్తుత నీటి వనరుల్ని నింపేలా స్ట్రక్చర్ల నిర్మాణం జరగాలి. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు చేసుకుంటూ ముందుకు వెళ్లాలి. సాగునీటి సంఘాలతో పాటు ప్రజల భాగస్వామ్యం ఉండాలి.

## మూడేళ్ల పెండింగ్‌కు ముగింపు పలకాలి..

- ఇంకెన్నాళ్లు పీఆర్‌సీ, ఐఆర్ కోసం ఎదురుచూడాలి
- వెంటనే ఉద్యోగుల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చాలి
- ఏపీ ఎన్‌జీజీవో సంఘ రాష్ట్ర కార్యవర్గ తీర్మానం
- ఎన్‌జీజీవో నాయకులు, ఉద్యోగులకు జోన్ల వారీగా శిక్షణ తరగతులు
- ఉద్యోగుల సమస్యల పరిష్కారం విషయంలో రాజీప్రసక్తే లేదు
- పెండింగ్ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర నాయకత్వం కట్టుబాటు
- ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర సంఘ అధ్యక్షులు ఎ.విద్యాసాగర్





**విజయవాడ,మే 18 (వార్తాప్రభ) :** మూడేళ్ల ఎదురుచూపులకు ముగింపు పలుకుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పీఆర్‌సీ ఛైర్మన్‌ను నియమించి.. ఉద్యోగుల ఆశలు నెరవేర్చేలా మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించాలని ఏపీ ఎన్‌జీవో రాష్ట్ర అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. విజయవాడ గాంధీనగర్‌లోని ఎ పి ఎన్జీవో హోంలో రాష్ట్ర సంఘ అధ్యక్షుడు అలపర్తి విద్యాసాగర్ అధ్యక్షతన ఆదివారం రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, అన్ని జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, మహిళా విభాగం, వివిధ విభాగాల సంఘ సభ్యులు పాల్గొన్న ఈ సమావేశంలో దాదాపు 12 గంటలపాటు ఉద్యోగుల వివిధ సమస్యలపై చర్చించారు. సమావేశం లో విద్యాసాగర్ మాట్లాడుతు వేతన సవరణ కమిషన్ నియామకం చాలా ఆలస్యమైందని, 2023 నుంచి వేతన సవరణ కోసం ఎదురుచూస్తున్నామని, వేతన సవరణ ఎప్పటి నుంచి అమలులోకి వస్తుందో స్పష్టత లేకపోవడం ఉద్యోగుల్లో ఆందోళన కలిగిస్తోందని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో 2023లోనే వేతన సవరణ కమిషనర్‌ను నియమించగా, కేంద్ర ప్రభుత్వం కూడా 2026 వేతన సవరణ ప్రక్రియను ముందుగానే ప్రారంభించిందని పేర్కొన్నారు. అయితే ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికీ పీఆర్‌సీ కమిషనర్ నియామకం జరగకపోవడం ఉద్యోగుల పట్ల సూచన ఏమైనా విషయంగా భావిస్తూ రాష్ట్ర ఈ అంశంపై రాష్ట్ర కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానం చేసిందన్నారు మరోవైపు ఉద్యోగుల బకాయిల చెల్లింపులు, పోలీసు కేసుల ఎత్తివేత తదితర అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ముందుకు సాగుతోందని పేర్కొంటూ, దాదాపు రూ.21 వేల కోట్ల బకాయిల విడుదలపై రాష్ట్ర కార్యవర్గం హర్షం నీయమన్నారు. పెండింగ్‌లో ఉన్న మెమో-57 ప్రకారం 2004కు ముందు నోటిపై అయిన అభ్యర్థులను ఓపీఎస్‌లోకి తీసుకురావడం, ప్రభుత్వ రంగ సంస్థలు, గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచడం, కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్, గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లు కల్పించడం, పెన్షనర్లకు అదనపు కంటిన్యూ పెన్షన్ అమలు వంటి కీలక అంశాలపై సమావేశంలో సమగ్ర చర్చ జరిగిందన్నారు ఈ సమస్యలన్నింటిపైనా ప్రభుత్వం సానుకూల దృక్పథంతో స్పందించి త్వరలోనే నిర్ణయాలు తీసుకుంటుందన్న ఆశాభావాన్ని సభ్యులు వ్యక్తం చేశారు.

**ఐవీఆర్‌ఎస్ కాల్స్‌తో చర్యలు సమంజసం కాదు:** ఐవీఆర్‌ఎస్ కాల్స్ విషయంలో ప్రభుత్వం ఉద్యోగులపై అధిక ఒత్తిడి తీసుకురావడం, వాటి ఆధారంగా సస్పెన్షన్ వంటి క్రమశిక్షణ చర్యలు చేపట్టడం సరికాదని రాష్ట్ర కార్యవర్గం అభిప్రాయం వ్యక్తం చేసిందన్నారు.ఐవిఆర్‌ఎస్ వ్యవస్థను కేవలం ఒక మోడల్‌గా పరిగణించి, దానిని మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా మార్చేందుకు తగిన విధానాలు అవలంబించాలే గాని, ఉద్యోగులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవడం తగదని పేర్కొంది. అలాగే ఉద్యోగులకు

- 2లో

## విద్యాభివృద్ధికి ఏటా 32 వేల కోట్ల రూపాయలు కేటాయింపు

- విద్యాభివృద్ధితోపాటు అనంతరం యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
- రాష్ట్రంలోని 25 లక్షల మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- నూజివీడు నియోజకవర్గంలో 10వ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థినీ విద్యార్థులకు కొలుసు పెద్ద రెడ్డయ్య చారిటబుల్ ట్రస్ట్ తరపున నగదు పురస్కారం అందించిన సన్మానించిన రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి



**నూజివీడు, మే 18 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదని , విద్యాభివృద్ధికోసం ఏటా 32 వేల కోట్ల రూపాయలకు పైగా వెచ్చిస్తున్నదని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి చెప్పారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం కొలుసు పెద్ద రెడ్డయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరంలో మండల స్థాయిలో మొదటి ఐదు స్థానాలలో నిలిచిన 25 మంది విద్యార్థినీ, విద్యార్థులకు 3 లక్షల రూపాయలు నగదు బహుమతిని అందజేసి, దుశ్శాలువా, మెమొంటోలతో మంత్రి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ ప్రపంచంలో విద్యకు మించిన ఆస్థి లేదని, పేదల తలరాతను మార్చేది విద్య అని, సమాజాభివృద్ధికి విద్య ఎంతో ముఖ్యమన్నారు. ప్రతిభ ఉన్న విద్యార్థిని ప్రోత్సహిస్తే భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తాడన్నారు. ప్రభుత్వ విద్య వ్యవస్థను సమూలంగా మార్చి, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఫలితాలు సాధించేలా ప్రభుత్వ విద్య వ్యవస్థను తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యా శాఖామంత్రి నారా లోకేష్ ఎంతో కృషిచేస్తున్నారన్నారు.

## సామాజిక చైతన్యానికి ప్రతీక కీ॥శే॥వీర్ల గోపాలకృష్ణమూర్తి

### -బీపీ మండల్ సేన అధ్యక్షులు డాక్టర్ అలా వెంకటేశ్వర్లు

**గుడివాడ,మే 18 (వార్తాప్రభ) :** సామాజిక నిబద్ధత, కుటుంబ విలువలు, ప్రజాసేవ భావన కు ప్రతీకగా ఉన్నత విలువలతో జీవనం కొనసాగించిన వీర్ల గోపాల కృష్ణమూర్తి స్ఫూర్తి దాయకులని బీపీ మండల్ సేన అధ్యక్షులు డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు యాదవ్ పేర్కొన్నారు. విశ్రాంతి ఐఏఎస్ అధికారిణి బి ఉదయలక్ష్మి, గుంటూరు జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి వీర్ల జ్యోతి బోస్ తండ్రి, విశ్రాంతి ఐపిఎస్ అధికారి బి రమణ కుమార్, సీనియర్ న్యాయమూర్తి “దివంగత” కొలుసు ప్రసాద్ ల మామ అయినా దివంగత వీర్ల గోపాలకృష్ణమూర్తి “సంస్మరణ సభ” పెదపారుపూడి మండలం వింజరంపాడు గ్రామంలో అధ్యంతం భావోద్వేగ భరితంగా జరిగింది. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు అధికారులు, అనధికారులు, బి.సి.,యాదవ సంఘాల నాయకులు పాల్గొని దివంగత వీర్ల గోపాల కృష్ణా మూర్తి చిత్రపటానికి పుష్పాంజలి , ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆలా మాట్లాడుతూ సమాజ అభ్యున్నతికి కట్టుబడి పని చేసే వ్యక్తుల స్ఫూర్తి తరతరాలకు మార్గదర్శకమవుతుందన్నారు. ఈ సందర్భంగా పలువురి ప్రముఖులతో పాటు ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ మాట్లాడుతూ గోపాల కృష్ణమూర్తి గారు విలువలతో జీవించిన వ్యక్తిత్వమని, ఆయన జీవన విధానం నేటి తరానికి ఆదర్శనీయంగా నిలుస్తుందని పేర్కొన్నారు. కుటుంబ వ్యవస్థలో



పరస్పర గౌరవం, సామాజిక బాధ్యత, ప్రజల పట్ల మానవీయ దృక్పథం వంటి అంశాలను ఆయన జీవితాంతం ఆచరించారని శ్రీరామ్ తెలిపారు. అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ సమాజంలో అందరితో ఆత్మీయ సంబంధాలు కలిగి ఉన్న మహనీయుడు గోపాలకృష్ణమూర్తి అని పేర్కొన్నారు. యాదవ ఉద్యోగుల సంఘం నాయకులు దాసరి శివకుమార్ యాదవ్, హైకోర్టు డిప్యూటీ రిజిస్ట్రర్ పల్లా వినోద్ కుమార్, జడ్పిటిసి మాజీ సభ్యులు జూనే బోయిన శివ యాదవ్, అఖిల భారత యాదవ మహా సంఘం రాష్ట్ర నాయకులు గోరిపర్తి శ్రీనివాస్ యాదవ్, వీర్ల నాని,అఖిల భారత యాదవ



మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొరిపర్తి సాంబశివరావు యాదవ్, తేజ గురునాథ్ బాబు యాదవ్ తదితరులు మాట్లాడుతూ యాదవ జాతి గర్వపడే విధంగా, స్ఫూర్తిదాయకంగా ఆణిముత్యాలు లాంటి సంతానాన్ని సమాజానికి అందజేసిన గోపాలకృష్ణమూర్తి యాదవ్ ధన్యుడని పేర్కొన్నారు. ఈ సంస్మరణ కార్యక్రమం ద్వారా గోపాలకృష్ణమూర్తి జీవిత ప్రయాణం ఆయన అందించిన మానవీయ విలువలు మరొసారి గుర్తు చేసినట్లు అయ్యింది. కుటుంబ సభ్యులు సహితులు సామాజికవేత్తలు యాదవ సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై గోపాలకృష్ణమూర్తికి ఘన నివాళులర్పించారు.

## 10 వ తరగతి లో ప్రతిభ చూపిన పాడి రైతుల పిల్లలను సన్మానించిన చైర్మన్ చలసాని ఆంజనేయులు



**హనుమాన్ జంక్షన్,మే 18 (వార్తాప్రభ) :** పదవ తరగతిలో అత్యధిక ప్రతిభ కనబరిచిన పాడి రైతుల పిల్లలను విజయ డైరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు వీరవల్లి మిల్క్ సొసైటీలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అమలు చేస్తున్న నూతన విద్యా విధానాలు మరియు విద్యా సంస్కరణల ఫలితంగానే గ్రామీణ విద్యార్థులు కూడా పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ మేనేజర్ మాగంటి హరిబాబు,సమితి వెటర్నరీ సిబ్బంది, వీరవల్లి మిల్క్ సొసైటీ అధ్యక్షులు కసుకుర్తి నిరంజనరావు, గుండపనేని ఉమా ప్రసాద్, కలపాల నాని బాబు,మండాది రవీంద్ర, మిల్క్ సొసైటీ డైరెక్టర్లు, పాడి రైతులు, గ్రామ పెద్దలు,సమితి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చలో మంగళగిరి

### యాదవ మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ



**గుంటూరు,మే 18 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం రాష్ట్ర కార్యదర్శి పాశం శ్రీకృష్ణదేవరాయ యాదవ్ ఆధ్వర్యంలో గుంటూరు బ్రాడీపేట తాలూకా కాంపౌండ్ లో గల ప్రభుత్వ పెన్షనర్స్ హాలు నందు యాదవ మహా ధర్నా పోస్టర్ ను ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కుర్రా శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని పోస్టర్ ను ఆవిష్కరించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో యాదవ కార్పొరేషన్ కు 6000 కోట్ల నిధులు కొరకు, రాజధాని ప్రాంతం లో 10 ఎకరాల భూమిలో 100 కోట్లతో యాదవ భవనం మరియు యాదవ విద్యార్థుల కొరకు హాస్టల్ వసతి, గృహ భవన నిర్మాణం కోసం, ఆవులు గేదెలు మేకల కొనుగోలు కోసం హామీ లేని సబ్సిడీ రుణాలు కొరకు డిమాండ్ చేస్తూ మే నెల 31వ తేదీన ఆదివారం అమరావతి రాజధాని ప్రాంతం మంగళగిరిలో యాదవ మహా ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. యాదవ హక్కులను అందరూ కలిసి ఐకమత్యంగా పోరాడి సాధించుకుందాం అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యాదవ సంఘం పెద్దలు ఉగ్గం సాంబశివరావు యాదవ్, అంగిరేకుల వర ప్రసాద్ యాదవ్, ఆలా రామకృష్ణ యాదవ్, కోనంకి మురళీకృష్ణ యాదవ్, లక్ష్మీప్రసన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేసిన కాగిత



**పెడన,మే 18 (వార్తాప్రభ) :** పెడనలో పచ్చిరొట్ట విత్తనాల పంపిణీని ప్రారంభించిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పెడన మార్కెట్ యార్డ్ లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలువురు రైతులకు ఆయన స్వయంగా విత్తన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి భూసారాన్ని పెంచుకోవడంలో పచ్చిరొట్ట ఎరువులైన జనుము పిల్లిపెసర వంటివి ఎంతో కీలమని తెలిపారు. వీటి సాగు వల్ల భూమికి అవసరమైన నత్రజని లభిస్తుందని తద్వారా దిగుబడులు పెరుగుతాయని రైతులకు వివరించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తక్కువ ఖర్చుతో నాణ్యమైన పంటలు పండించాలని కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నియోజకవర్గవ్యాప్తంగా అన్ని రైతు సేవ కేంద్రాల్లో విత్తనాలు అందుబాటులో ఉంచుతామన్నారు. ఈ విత్తనాల పంపిణీలో ఎటువంటి జాప్యం కలగకుండా చూడాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శలపాటి ప్రసాద్ శీరం ప్రసాద్ కన్నెపోటి సాయి కిరణ్ యాదవ్ మట్టా వెంకటేశ్వరావు రైతులు పాల్గొన్నారు..

## ప్రధాని మోదీ, ముఖ్య మంత్రి చంద్రబాబు స్ఫూర్తితో చైర్మన్ చలసాని సైకిల్ యాత్ర



**హనుమాన్ జంక్షన్,మే 18 (వార్తాప్రభ) :** ఇంధన పొదుపును పాటించాలని వారంలో ఒక రోజు వాహనం లేకుండా ప్రయాణం చేయాలని ప్రధాన మంత్రి మోడీ,ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారని, అందువల్ల ప్రజలందరూ వారంలో ఒక రోజు తమ వాహనాలను ఉపయోగించకుండా ఇంధన పొదుపునకు సహకరించాలని విజయా డైరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు కోరారు. వాహనాలను పక్కన పెట్టి సైకిల్‌ను తొక్కడం వల్ల డబ్బులు ఆదాతో పాటుగా కాలుష్యం కూడా తగ్గుతుందని ఆశయం నెరవేరుతుందని తెలిపారు. చలసాని హనుమాన్ జంక్షన్ గుడివాడ రోడ్ లోని తన ఇంటి వద్ద నుండి సైకిల్ పై యాత్ర ప్రారంభించి బాపులపాడు మండలం లోని ఉమామహేశ్వరపురం గ్రామంలో మిల్క్ సొసైటీ వద్ద పాడి రైతులతో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పాల్గొన్నారు.అక్కడ ముగించుకుని వీరవల్లి పాల సొసైటీ వద్ద 10 వ తరగతి విద్యార్థులను అభినందించే కార్యక్రమం లో పాల్గొన్నారు. అక్కడ నుండి వీరవల్లి లోని కామధేను ఫ్యాక్టరీ లో కార్యకలాపాలు ముగించుకుని తిరిగి హనుమాన్ జంక్షన్ లో ఆయన ఇంటికి చేరుకున్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా ఈ రోజు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చెప్పారు. మొత్తం20 కిలోమీటర్లు సైకిల్ పైనే పర్యటించారు. ఈ సందర్భంగా చైర్మన్ చలసాని మాట్లాడుతూ కొన్ని దేశాల అనాలోచిత నిర్ణయాల వల్ల యుద్ధం జరిగిందని,దాని వల్ల ప్రపంచం మొత్తం గ్యాస్, పెట్రోల్,డీజిల్ ధరలు పెరుగుతున్నాయని చెప్పారు.ముడిచమురు ధరలు పెరగడం వల్ల అన్ని రకాల నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు.. కొన్ని రోజుల పాటు పొదుపు చర్యలు పాటించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ప్రజానీకానికి సూచించారని గుర్తుచేశారు.వారిని ఆదర్శంగా తీసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కూడా వారి కాన్వాయ్‌లోని వాహనాల సంఖ్యను తగ్గించుకున్నారని వెల్లడించారు. అందులో భాగంగానే తాను కూడా సైకిల్‌పై పర్యటనకు వచ్చానని చెప్పారు.ఈ పర్యటనలో హనుమాన్ జంక్షన్ పాలశీతల కేంద్రం మేనేజర్ మాగంటి హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## యాదవ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

● మే 31న నెల్లూరు యాదవ్ భవన్ లో కార్యక్రమం ● మయూరి శ్యాం యాదవ్



**గూడూరు,మే 18 (వార్తాప్రభ) :** 2025–26 విద్యా సంవత్సరం లో పదవ తరగతిలో 480 మార్కులు పైగా సాధించిన యాదవ విద్యార్థిని విద్యార్థులకు నెల్లూరు జిల్లా యాదవ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ప్రతిభ పురస్కారాలు అందజేయను న్నట్లు సంస్థ గౌరవ సలహాదారు మయూరి శ్యామ్ యాదవ్ తెలియజేశారు. గొలగ మూడి రోడ్డు, కొండాయపాలెం, నెల్లూరు నందుగల యాదవ భవన్ నందు 31/5 /2026వ తేదీ ఆదివారం ఉదయం 7 గంటల నుండి నెల్లూరు జిల్లా యాదవ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు అందించబడుతాయన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఉన్న యాదవ విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినది గా కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ ప్రముఖులు పాల్గొని విద్య దాని ప్రాముఖ్యత గురించి తెలియజేస్తారు మరియు కెరియర్ గైడెన్స్ ప్రోగ్రామ్ గురించి మర్వాడి యూనివర్సిటీ గుజరాత్ అడ్మిషన్ డైరెక్టర్ హరి కృష్ణ వివరిస్తారని శ్యాం పేర్కొన్నారు.కావున అర్హత కలిగిన యాదవ విద్యార్థిని విద్యార్థులు కింది ఫోన్ నెంబర్ కు తమ మార్కుల లిస్టు కాపీని వాట్సాప్ లో పంపించి పేరు నమోదు చేసుకోవలసినదిగా యాదవ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9948606664 అని తెలిపారు.

## అత్యద్భుతంగా గాయకులు రాజబాబు "శ్రీ అన్నమయ్య సంకీర్తనావళీ"

● మూడు గంటల పాటు తన్మయత్వం చెందిన భక్తులు ● కరక రాజబాబు ను సత్కరించిన అధికారులు





**కాకినాడ, మే 18 (వార్తాప్రభ) :** ఏడు వారాల వెంకన్నబాబుగా పేరుగాంచిన కోనసీమ తిరుమల వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం, వాడపల్లి చైర్మన్ ముదునూరి వెంకటరాజు,డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి నల్లం సూర్య చక్రధరరావు ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు ఆధ్యాత్మిక,సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా స్వామివారి సన్నిధిలో టి.వి మరియు ఆకాశవాణి గాయకులు,యాంకర్ కరక రాజుబాబు చే మూడు గంటల పాటు వ్యాఖ్యానంతో పాటు సాగిన" శ్రీ అన్నమయ్య సంకీర్తనావళి" అనే భక్తి సంగీత కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.ఈ గీతాలాపనను ఆద్యంతం వీక్షించిన భక్తులు ఆధ్యాత్మికచింతనతో తన్మయత్వం చెందామని చెప్పడం విశేషం. అనంతరం దేవస్థాన అధికారులు కర్రి వెంకటరాజు గాయకులు రాజుబాబును అభినందిస్తూ దుశ్శాలువను కప్పి,స్వామివారి చిత్రపట్టంతో పాటుతీర్థ ప్రసాదాలనందించి ఘనంగా సత్కరించారు.పిమ్మట గాయకులు రాజుబాబు దేవస్థాన ధర్మకర్తల మండలికి ,అధికారులకు కృతజ్ఞతలు తెలియజేసారు.

## నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**మైలవరం,మే 18 (వార్తాప్రభ) :** స్థానిక మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నేడు అనగా 19 మే 2026వ తేదీ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పి.అనురాధ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ ఇస్లావతు ప్రసన్న రాణి అధ్యక్షతన జరిగే సర్వసభ్య సమావేశం ఉదయం 10.00 గంటలకు ప్రారంభమవుతుం దని తెలిపారు.ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు,అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపీడీవో విజ్ఞప్తి చేశారు.

## అభయ ఆంజనేయుని సన్నిధిలో ఎస్సీ, ఎస్టీ కోర్టు ఏపీపీ భోగిరెడ్డి వెంకన్న బాబు దంపతుల ప్రత్యేక పూజలు



**హనుమాన్ జంక్షన్,మే 18 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా ఎస్సీ, ఎస్టీ కోర్టు ఏపీపీ భోగిరెడ్డి వెంకన్న బాబు దంపతులు హనుమాన్ జంక్షన్‌లోని అభయ ప్రదాత శ్రీ అభయాంజనేయ స్వామి వారిని దర్శించుకుని పునీతులయ్యారు. ముందుగా ద్వారకాతిరుమల క్షేత్రంలో శ్రీవారిని దర్శించుకుని, తిరుగు ప్రయాణంలో మార్గమధ్యంలో ఉన్న హనుమాన్ జంక్షన్ శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయంలో భక్తిశ్రద్ధలతో స్వామి వారికి ప్రత్యేక అర్చనలు, పూజలు నిర్వహించారు. ఆంజనేయ స్వామి వారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని, సమాజంలో అందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా వారు ప్రార్థించారు. అనంతరం ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల నడుమ భోగిరెడ్డి వెంకన్న బాబు దంపతులకు శేషవస్త్రం సమర్పించి, వేద ఆశీర్వచనం చేశారు. స్వామివారి పవిత్ర తీర్థప్రసాదాలను వారికి అందజేశారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## కోడెబోయిన సీతరామానూజమ్మ వర్ధంతిని పురస్కరించుకొని నివాళులు అర్పించిన డా. వల్లభనేని వంశీ మోహన్



**హనుమాన్ జంక్షన్,మే 18 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం వీరవల్లి గ్రామానికి చెందిన కోడెబోయిన బాబి తల్లి సీతారామాంజమ్మ వర్ధంతి పురస్కరించుకుని శ్రద్ధాంజలి ఘటించిన గన్నవరం మాజీ శాసనసభ్యులు డా.వల్లభనేని వంశీ మోహన్. అనంతరం చిత్రపటానికి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వై నగేష్, జడ్పిటిసి కొమరవల్లి గంగాభవాని, గన్నవరం ఎంపీపీ అనగాని రవి, గన్నవరం జడ్పిటిసి అన్నవరపు ఎలిజిబెత్ రాణి, గూడవల్లి రత్న సుధాకర్, మొల్పూరి ప్రభుకాంత్ ఎంపీటీసీ పడగల,ఎంపీటీసీ పడకలకోటేశ్వరరావు, పిసిసి జనరల్ సెక్రెటరీ వింత సంజీవరెడ్డి, విజయవాడ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర హర శెట్టి నరసింహారావు, రిటైర్డ్ రవాణా శాఖ కమిషనర్ జి ఆర్ రవీంద్రనాథ్, రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గరికిపాటి శివశంకర్, గుండపనేని ఉమా వరప్రసాద్ తదితర రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.

## పెరిగిన పెట్రోల్ డీజిల్ రొయ్యల మేత ధరలు వెంటనే తగ్గించాలి

● డిమాండ్ చేసిన ఉప్పాల రాము



**పెడన,మే 18 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఎన్నడూ లేనివిధంగా పెట్రోలు డీజిల్ రొయ్యల మేత ధరలను పెంచడం ఆందోళనకర విషయంఅని నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ ఉప్పాల రాము అన్నారు.ఎన్నికలకు ముందు తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తే పెట్రోలు డీజిల్ ధరలను తగ్గిస్తామని తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చినప్పటికీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను విస్మరించి దేశంలోనే అన్ని రాష్ట్రాల కంటే అధిక ధరలకు పెట్రోలు డీజిల్ విక్రయించడం జరుగుతోంది ఈ నేపథ్యంలో పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పెడన టౌన్ ఎమ్మార్వో కార్యాలయం వద్ద సోమవారం నిరసన తెలియజేసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్రోలు డీజిల్ ధరలను పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వ తీసుకున్న నిర్ణయం పట్ల ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ ఛార్జీలు, రవాణా ఖర్చులు పెరిగి సామాన్య మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ సమయంలో ఇంధన ధరల పెంపు ప్రజలపై మరింత భారంగా మారింది.ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ కూటమి నాయకులు పెట్రోలు, డీజిల్ ధరలను తగ్గిస్తామని, ప్రజలపై భారం మోపబోమని మేనిఫెస్టోలో ప్రత్యేకంగా హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ కాలంలో పెట్రో ధరల అంశంపై తీవ్ర విమర్శలు చేసిన నాయకులు ఇప్పుడు అధికారంలోకి వచ్చిన వెంటనే ధరలను పెంచడం ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేసింది. ప్రజలకు ఇచ్చిన హామీలకు విరుద్ధంగా తీసుకున్న ఈ నిర్ణయం పూర్తిగా ప్రజా వ్యతిరేక చర్య అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెడన నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు మైలా రత్నకుమారి జన్యావుల ఝాన్సీ జన్ను నాగమల్లేశ్వ రావు వన్నెంరెడ్డి మహంకాలరావు పిన్నింటి మహేష్ తిరుమాని శ్రీనివాస్ రాజులపాటి అచ్యుతరావు ముత్యాల నాగేశ్వరావు సంగా మధు మహ్మద్ ఖాజా బండారు మల్లి బళ్ళ గంగయ్య గోరిపర్తి రవి లోయ ఆంజనేయులు పేరిశెట్టి నాగరాజు తుమ్మా శ్రీను పాల్గొన్నారు...

## వీరవల్లి పదో తరగతి ప్రతిభావంతులకు సహకార సంఘం తరుపున సత్కారం, నగదు బహుమానం



**హనుమాన్ జంక్షన్, మే 18 (వార్తాప్రభ) :** 2025–26 సంవత్సరం లో పదో తరగతిలో అత్యధిక మార్కులతో తమ ప్రతిభను చాటి రాబోయేతరం విద్యార్థులకు ఆదర్శంగా నిలిచినా వీరవల్లి గ్రామ విద్యార్థులను, వారి తల్లి తండ్రులను సహకార సంఘం తరుపున సత్కరించి, నగదు బహుమతిలు అందించారు. రానున్న రోజులో ఈ విద్యార్థులు ఎంతో ఉన్నత స్థాయిలో ఉండాలి వీరి భవిష్యత్తు బంగారు బాట కావాలి అని ఆశిస్తూ సహకార సంఘ ప్రెసిడెంట్ కలపాల నాని బాబు అభినందించారు. అనంతరం విద్యార్థులు ఆ స్థాయి మార్కులతో రాణించడానికి ముఖ్య పాత్ర వహించిన పాఠశాల ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమం లో సంఘ డైరెక్టర్ బొడ్డుపాటి నాగరాజు, కేడిసిసి బ్యాంక్ చీఫ్ మేనేజర్ అవినాష్, సూపర్వైజర్ నజీర్,ప్రకాష్, గ్రామ పెద్దలు గుండపనేని ఉమా వరప్రసాద్, లంక అజయ్, గుండపనేని వేణు గోపాల్,నందమూరి వేణు గోపాల్, అమృతపల్లి సూర్యనారాయణ,వడ్లమూడి రమేష్,బుగ్గ శివ,లంక రత్న కిషోర్, నళిని కాంత్,మండాది రవీంద్ర,సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మల్లవల్లి గ్రామంలో అక్రమ గంజాయి రవాణాన్ని అడ్డుకున్న హనుమాన్ జంక్షన్ సి ఐ వీరవల్లి ఎస్ ఐ



**హనుమాన్ జంక్షన్,మే 18 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వి విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ ఆదేశాల మేరకు, గన్నవరం ఇన్చార్జి డిఎస్పి పి శ్రీనివాసరావు పర్యవేక్షణలో, హనుమాన్ జంక్షన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్ రమేష్ ఆధ్వర్యంలో వీరవల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ సత్యం సురేష్ తమ సిబ్బందితో కలిసి గంజాయి అక్రమ రవాణా అవుతున్నది అన్న విశ్వసనీయ సమాచారం మేరకు మల్లవల్లి గ్రామ శివారు కొమ్మూరు వెళ్ళు దారిలో ఎన్ ఎస్ పి కాలువ వద్ద వాహన తనిఖీ చేయుచుండగా నూజివీడు కు చెందిన నిమ్మకూరి త్రినాథ్, మల్లవల్లి గ్రామానికి చెందిన దండగల వెంకటప్రసాద్ అను ఇద్దరు ఎపి 37జ్9422 మోటార్ సైకిల్ పై 2.5 కేజీల గంజాయిని అక్రమంగా విజయవాడ తరలించుచుండగా వారిని అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసి వారి వద్ద నుండి మోటార్ సైకిల్, గంజాయిని స్వాధీన పంచుకున్నారు. ఇద్దరు ముద్దాయిలను రిమాండ్ నిమిత్తం నూజివీడు కోర్టు నందు హాజరపరిచారు.

## పెంచిన డీజిల్ పెట్రోల్ ధరలు తగ్గించాలి



**తిరువూరు,మే 18 (వార్తాప్రభ) :** తిరువూరు కేంద్ర ప్రభుత్వం పెంచిన డీజిల్ పెట్రోల్ ధరలు తగ్గించాలని రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసనలో ధర్నాలు కొనసాగాలని మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామి దాస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం స్వామి దాస్ పార్టీ ఆఫీసు నుండి పార్టీ కార్యకర్తలు నాయకులతో కలిసి ఆర్డీవో కార్యాలయమునకు వెళ్లి ఆర్డిఓ ఏ కుమార్ కు వినతి పత్రం అందజేశారు అనంతరం స్వామిదాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పచ్చి అబద్ధాలు అసత్యాలు మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాల పైన కూడా ప్రజలు చర్చించుకుంటున్నారు ఈ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ప్రజలు అర్థం చేసుకుంటున్నారు ఎన్నికల మేనిఫెస్టో పెట్రోల్ డీజిల్ పై వ్యాట్ తగ్గించి ప్రజలకు పెట్రోల్ డీజిల్ రేట్లు పెంచమని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు మాట మార్చి ప్రజలను దగా చేసింది మేనిఫెస్టో చెప్పిన విధంగా పెట్రోల్ డీజిల్ రేట్లు తగ్గించాలి స్వామిదాస్ డిమాండ్ చేశారు పెట్రోల్ డీజిల్ ధరలు పెరగటంతో ఇత్యవసర సరుకులు పప్పు ఉల్లిపాయ నూనె సరుకు రేట్లు అమాంతంగా పెరిగిపోయాయి నిత్యవసర వస్తు రేట్లు పెరగడంతో చిన్న చిన్న కార్మికులు హోటల్లో పని చేసే కార్మికులు తాపీ పని చేసే కార్మికులు చేతివృత్తిదారులు నిత్యవసర వస్తువులు కొనలేక ఇబ్బందులు పడుతున్నారు అంతేకాదు పెట్రోల్ రేటు పెరగడంతో దానికి అనుసందంగా ఇంటి అద్దెలు షాప్ అద్దెల పెరిగిపోతున్నాయి తక్షణమే కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలుపచ్చి పెట్రోల్ డీజిల్ రేటు తగ్గించాలని స్వామిదాస్ డిమాండ్ చేశారు.

## గూడూరు ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్



**పెడన,మే 18 (వార్తాప్రభ) :** గూడూరు ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ కు బొల్లా రాజేష్ మొదటి బహుమతి గా రూ.25 వేలు స్పాన్సర్ చేసారు. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో రాముడుపేట టీం పై గూడూరు మెయిన్ టీం విజయం సాధించారు. అనంతరం జరిగిన బహుమతి ప్రధాన కార్యక్రమంలో బొల్లా రాజేష్ మొదటి బహుమతి గా రూ.25 వేలు ట్రోఫీ ని ఫైనల్ విజేత గూడూరు టీంకి అందజేశారు. ఈ సందర్భంగా బొల్లా రాజేష్ మాట్లాడుతూ పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ గారి స్ఫూర్తితో జరిగిన ఈ టోర్నమెంట్ ని ఎంతో సమర్థవంతంగా నిర్వహించిన జీపీఎల్ మేనేజ్మెంట్ వారిని అభినందించారు. ప్రతి సంవత్సరం ఇలాగే క్రికెట్ టోర్నీ నిర్వహిస్తూ యువతలో క్రీడా స్ఫూర్తిని నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోపి నాగబాబు ప్రధాన కార్యదర్శి తోట వేణు గూడూరు గ్రామ మాజీ సర్పంచ్ పోతన రామోజీ టీడీపీ రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ఎన్ ఎ బేగ్ గూడూరు జనసేన పార్టీ అధ్యక్షులు దాసరి ఉమా సాయిరాం టీడీపీ సీనియర్ నాయకులు బొర్రా నాగరాజు గూడూరు గ్రామ యువత కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మూడేళ్ల పెండింగ్‌కు ముగింపు పలకాలి..

(మొదటిపేజీ తరువాయి)

సంబంధించిన హెల్త్ కార్డు వ్యవస్థలో అనేక లోపాలు ఉన్నాయని, కార్డు ఉన్నప్పటికీ సరైన వైద్య సేవలు అందడం లేదని పలువురు సభ్యులు రాష్ట్ర కార్యవర్గ దృష్టికి తీసుకువచ్చారు. ఈ అంశంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ఉద్యోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కార్యవర్గం కోరింది.

**పీఆర్‌సీపై రాజీ లేదు.. ఉద్యోగుల హక్కుల సాధనే లక్ష్యం!:**

ప్రభుత్వంతో నిరంతర చర్చలు, ప్రయత్నాల ద్వారా ఉద్యోగులకు సంబంధించిన అనేక సమస్యల పరిష్కార దిశగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ముఖ్యంగా పీఆర్‌సీ కమిటీ నియామకం విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న అన్ని అంశాల పరిష్కారానికి రాష్ట్ర నాయకత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. అలాగే ఉద్యోగులు, సంఘ నాయకులకు సంబంధించి అన్ని జోన్ల వారీగా శిక్షణ తరగతులు నిర్వహించాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్ర మహిళా విభాగం ఆధ్వర్యంలో రాష్ట్ర మహిళా సదస్సు నిర్వహించాలని సూచించగా, రాష్ట్ర కార్యవర్గం ఏకగ్రీవంగా ఆమోదించినట్లు వెల్లడించారు. అలాగే ఉద్యోగులకు సరెండర్లు కూడా ప్రభుత్వం దృష్టికి సారించాలని సమావేశం అభిప్రాయపడింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.వి.రమణ మాట్లాడుతూ పదవీ విరమణ వయస్సును 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచే అంశం, మెమో–57 అమలు ద్వారా సుమారు 11 వేల మందిని ఓపీఎస్‌లోకి తీసుకురావడం, కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ వంటి అంశాలపై ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉందని పేర్కొన్నారు.

# రామగుండం అభివృద్ధికి కొత్త దశ!!

- తహసీల్దార్ కార్యాలయానికి నూతన భవనం
- ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కృషి ఫలితం
- హర్షం వ్యక్తం చేసిన మాజీ కార్పొరేటర్ కన్నూరి



**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 18 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం పట్టణ అభివృద్ధి యాత్రలో కొత్త అధ్యాయం మొదలైంది. మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు కృతజ్ఞతలు తెలుపుతూ, పట్టణానికి తహసీల్దార్ కార్యాలయం కోసం నూతన భవనం మంజూరు చేసి నిర్మాణం చేపట్టేలా ఆదేశించిన ఎమ్మెల్యే సేవలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. గతంలో అభివృద్ధి అవకాశాలు కోల్పోయిన ఈ పట్టణం, ఆయన నాయకత్వంలో కొత్త ఉత్సాహాన్ని పొందుతోంది అని తెలిపారు. సుమారు 20 కోట్ల రూపాయలతో ఆరు డివిజన్లలో సమగ్ర అభివృద్ధి పనులు, 250 కోట్ల పైచిలుకు నిధులతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం, 60 లక్షలతో షాపింగ్ కాంప్లెక్స్, సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ఏర్పాటు, ఇప్పుడు 50 లక్షలతో తహసీల్దార్ కార్యాలయం నిర్మాణం ఇవన్నీ ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలే అని సంతోషం వ్యక్తం చేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా సేవను ధ్యేయంగా పెట్టుకుని ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే కృషి వల్ల పట్టణ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు అని అన్నారు.

# రామగుండం ఆసుపత్రిలో బీపీ అవగాహన!!

- ప్రపంచ రక్తపోటు దినోత్సవం ఘనంగా నిర్వహణ
- హైపర్ టెన్షన్‌పై ప్రజలకు వైద్యుల సూచనలు
- బీపీ పరీక్షలతో ఆరోగ్య చైతన్యం
- సమతుల్య ఆహారం, వ్యాయామంతో బీపీ నియంత్రణ
- హృదయ, మూత్రపిండ సమస్యలపై అవగాహన






**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 18 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా హైపర్ టెన్షన్ బిపి అవగాహన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్సీడీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రాజమౌళి, ఆర్ఎంఓ డాక్టర్ కృపా భాయ్, ఇన్చార్జ్ ఆర్ఎంఓ డాక్టర్ రాజు, లక్ష్మీపూర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మణికేశ్వర్ రెడ్డి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ, అధిక రక్తపోటు వల్ల కలిగే హృదయ సంబంధిత వ్యాధులు, మూత్రపిండ సమస్యలు, స్ట్రోక్ వంటి ప్రమాదాలను వివరించారు. సమతుల్య ఆహారం, క్రమమైన వ్యాయామం, మానసిక ప్రశాంతత, ధూమపానం మరియు మద్యపానం నివారణ వంటి జీవనశైలి మార్పులు రక్తపోటు నియంత్రణలో కీలకమని సూచించారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక లెక్చర్లు, ప్రశ్నోత్తరాలు నిర్వహించారు. రోగుల కోసం ఉచిత బిపి పరీక్షలు ఏర్పాటు చేసి, తక్షణ సలహాలు అందించారు. హైపర్ టెన్షన్ ఒక మౌన వ్యాధి, దీన్ని నిర్లక్ష్యం చేస్తే తీవ్రమైన సమస్యలు వస్తాయి అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు వైద్యుల సూచనలను శ్రద్ధగా విని, ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని సంకల్పించారు. ఆసుపత్రి వాతావరణం ఆరోగ్య చైతన్యంతో నిండిపోయింది. కుటుంబ సభ్యుల సహకారం కూడా రక్తపోటు నియంత్రణలో ముఖ్యమని వైద్యులు గుర్తు చేశారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజల్లో ఆరోగ్యంపై కొత్త ఉత్సాహం కలిగింది. ఈ కార్యక్రమంలో ఎన్సిడి కౌన్సిలర్ రజిత, స్టాఫ్ నర్స్, హెల్త్ అసిస్టెంట్ తిరుపతి, అనిత, ఏఎన్ఎంలు స్వప్న, పద్మ, అలాగే ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

## కూకట్‌పల్లిలో ప్రత్యక్షమైన నెమలి

**కూకట్ పల్లి, మే 17(వార్తాప్రభ):**పాపిరెడ్డినగర్‌లోని పోచమ్మ ఆలయ మైదానంలో ఆదివారం జాతీయ పక్షి నెమలి ప్రత్యక్షమైంది. స్థానిక




వైదానంలో ఒక్కసారిగా నెమలి కనిపించడంతో పరిసర ప్రాంతాల ప్రజలు ఆశ్చర్యానికి గురయ్యారు.దీనిని గమనించిన స్థానిక బీజేపీ నాయకుడు రమేష్ యాదవ్ వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం అందించారు. పెట్రోలింగ్ సిబ్బంది సకాలంలో ఘటనా స్థలానికి చేరుకుని నెమలిని సురక్షితంగా అదుపులోకి తీసుకున్నారు. అనంతరం రమేష్ యాదవ్‌తో పాటు కిరణ్ ముదిరాజ్, బాలు, రమాకాంత్ రెడ్డి, రాజేష్ ముదిరాజ్ తదితరుల సహకారంతో పక్షిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.పోలీసు అధికారులు వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించి, నెమలిని వారికి అప్పగించేందుకు చర్యలు చేపట్టారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి జాతీయ పక్షిని సురక్షితంగా కాపాడిన స్థానిక నాయకులను, పోలీసులను కాలనీవాసులు అభినందించారు.

# కనుమరుగవుతున్న బంధాలు

- నాటి ప్రేమలు నేడు కరువు
- పెద్దల మాటకు గౌరవం ఏది?
- కలిసి ఉంటేనే కలదు సుఖం
- బంధం బరువు కాదు, బలం



**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 18 (వార్తా ప్రభ ప్రతినిధి)** ఒకప్పుడు వీధి గుమ్మంలో కూర్చుని కబుర్లు చెప్పుకున్న కుటుంబాలు నేడు వాట్సాప్ స్టేటస్‌లతో సరిపెడుతున్నాయి. రక్త సంబంధం ఉన్నా రాకపోకలు లేవు. పండగలు వచ్చినా ఫోన్ కాల్‌తో ముగిసిపోతున్నాయి.

ఎందుకిలా జరుగుతోంది?

**కమర్షియల్ ఆలోచన:** ప్రతి బంధాన్ని లాభనష్టాలతో బేరీజు వేసుకుంటున్నారు. "నాకేంటి ఉపయోగం?" అనే ప్రశ్న ముందుకొస్తోంది. సమయం అంటే డబ్బు అయిపోయింది. అమ్మానాన్నలను చూడటానికి వెళ్లడం కూడా షెడ్యూల్‌లో ఖాళీ ఉంటేనే.

**నాటి ప్రేమ నేడు కరువు:**ఒకప్పుడు ఇంట్లో పదిమంది ఉన్నా చోటు సరిపోయేది. ఇప్పుడు ఇద్దరు ఉన్నా మనసులు దూరం. చిన్న చిన్న మనస్పర్థలకే మాటలు కట్. అలిగి వెళ్లిన మనిషిని బతిమాలే ఓపిక లేదు.

**పెద్దల మాటకు విలువ తగ్గింది:**అనుభవం కంటే గూగుల్‌ను నమ్ముతున్నాం. "మా కాలంలో" అని పెద్దలు చెప్తే "ఇది మీ కాలం కాదు" అని కొట్టిపారేస్తున్నాం. వాళ్ల కన్నీళ్లు మనకు కనిపించడం లేదు.

**కలిసి ఉంటే కలదు సుఖం – మరచిన సత్యం:**ఉమ్మడి కుటుంబాల్లో కష్టం వస్తే పంచుకునేవారు, సుఖం వస్తే పండుగ చేసుకునేవారు.




ఇప్పుడు ఫ్లాట్‌లలో గోడలు దగ్గరయ్యాయి కానీ మనుషులు దూరమయ్యారు. పక్కింట్లో వాళ్లు ఏడ్చినా తలుపు వేసుకుంటున్నాం. అమ్మ చేతి గోరుముద్ద, నాన్న భుజంపై చేయి, అమ్మమ్మ కథలు, తాతయ్య ఊసులు... ఇవన్నీ కాలగర్భంలో కలిసిపోతున్నాయి. పిల్లలకు బంధువులు అంటే ఫోన్‌లో ఫోటోలు మాత్రమే. చుట్టరికం అంటే ఫంక్షన్‌కి పిలిస్తే వచ్చే గెస్ట్‌లు.

**మళ్లీ బంధాలను బతికిద్దాం**

**బంధం అంటే బరువు కాదు, బలం:** డబ్బు సంపాదించవచ్చు కానీ కాలం వెనక్కి రాదు. పోయిన తర్వాత ఫోటోకు దండ వేసే కంటే, బతికి ఉండగానే ఒక్కసారి పలకరిద్దాం. ఈ వారం ఒక ఫోన్ కాల్ చేయండి. వీలైతే ఒకసారి వెళ్లి రండి. "ఎలా ఉన్నావ్?" అని అడగడానికి ఖర్చు ఏముంది? పెద్దల ఆశీస్సులు, పిల్లల అల్లర్లు, అందరూ కలిసున్న ఆ ఇల్లు... అదే నిజమైన స్వర్గం. కలిసి ఉంటేనే కలదు సుఖం అనే మాటను మళ్లీ గుండెల్లో నింపుకుందాం. రక్త సంబంధాలకు రాకపోకలు పెంచుదాం.

# ఉపాధి కూలీలకు ఉపశమనం!!

- ఉచితంగా మజ్జిగ పంపిణీ
- ఉపాధి కూలీల శ్రమకు గౌరవం ఇవ్వడం అందరి బాధ్యత
- ప్రజల శ్రేయస్సు కోసం సేవా కార్యక్రమాలు కొనసాగాలి
- మాజీ కార్పొరేటర్ కౌశిక లత



**పెద్దపల్లి/ పాలకుర్తి: మే 18 (వార్తాప్రభ ప్రతినిధి)** పాలకుర్తి మండల ఈసాల తక్కలపల్లి గ్రామంలో రామగుండం మాజీ కార్పొరేటర్ కౌశికలత ముఖ్య అతిథిగా పాల్గొని, సంకరి కుమార్ ఆధ్వర్యంలో ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకురాలు కౌశిక లత మాట్లాడుతూ, ఉపాధి కూలీల శ్రమకు గౌరవం ఇవ్వడం మనందరి బాధ్యత. వేసవి వేడిలో కష్టపడుతున్న వారికి మజ్జిగ ప్యాకెట్లు అందించడం చిన్న సహాయం అయినా, అది వారికి ఉపశమనం కలిగిస్తుంది. గ్రామంలో ప్రతి ఒక్కరూ కలసి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం సమాజంలో ఐక్యతను పెంచుతుంది. సంకరి కుమార్ తీసుకున్న ఈ ముందడుగు అభినందనీయం. ప్రజల శ్రేయస్సు కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగాలని ఇది తన ఆకాంక్ష అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండి శ్రీనివాస్ గౌడ్, మాదాసు శ్రీనివాస్, వార్డు సభ్యులు సంకరి కుమార్, గన్నెవరపు సాయికుమార్, పొన్నాల సాగర్, జూపాక వెంకటేష్, బత్తిని సతీష్ తో పాటు కానుగుల శ్రావణ్, చంద్రమోహన్, రాజేశం, లక్కాకుల శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కొత్త పింఛన్ల కోసం కళ్లలో ఆశలు...!!

- అర్హత ఉన్నా అందని సర్కారు చేయూత
- "ప్రజా పాలన"లో సగం కాలం గడిచినా... ఇంకా ఎదురుచూపులే
- పింఛన్ కోసం కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు
- బోగస్ తొలగించండి... అర్హులకు అందించండి
- వృద్ధుల ఆవేదన... వికలాంగుల వేడుకోలు




**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 18 (వార్తాప్రభ ప్రతినిధి )** వృద్ధాప్యం భుజాలపై భారంగా మారింది...కాళ్లు సహకరించక మంచానికే పరిమితమైన వికలాంగుల జీవితం నిస్సహాయంగా మారింది...భర్తను కోల్పోయి పిల్లల భవిష్యత్తు కోసం పోరాడుతున్న వితంతువుల కళ్లలో ఇంకా ప్రభుత్వ సహాయం కోసం ఆశ చావలేదు...ప్రజా పాలన పేరుతో కొత్త పింఛన్లు మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన రోజు నుంచి వేలాది మంది ఆశతో ఎదురుచూస్తున్నారు. గ్రామ సచివాలయాలు, మున్సిపల్ కార్యాలయాలు, మీ సేవ కేంద్రాల చుట్టూ తిరుగుతూ దరఖాస్తులు చేసుకున్నారు. అర్హత పత్రాలు సమర్పించారు. అధికారులు ఇంటింటికీ వచ్చి పరిశీలనలు కూడా చేశారు. కానీ నెలలు గడుస్తున్నా... పింఛన్ మాత్రం చేతికి అందడం లేదు."ఈ నెల వస్తుంది... వచ్చే నెల వస్తుంది..." అనే మాటలతో కాలం గడుస్తోంది. ప్రజా పాలనలో ఇప్పటికే సగం సమయం పూర్తవుతున్నా కొత్త పింఛన్లపై స్పష్టత లేకపోవడం లబ్ధిదారులను తీవ్ర నిరాశకు గురి చేస్తోంది. నిజంగా అర్హత ఉన్న వృద్ధులు, వికలాంగులు, వితంతువులు రోజువారీ అవసరాలకు కూడా ఇతరులపై ఆధారపడాల్సిన పరిస్థితి




ఏర్పడింది.కొంతమంది వృద్ధులు మందులు కొనలేక బాధపడుతుంటే... వికలాంగులు ఉపాధి లేక ఇళ్లకే పరిమితమవుతున్నారు.

"మాకు పెద్దగా ఏమీ అవసరం లేదు... నెలకు వచ్చే ఆ కొద్దిపాటి పింఛన్ మా బతుకుకు అండగా ఉంటుంది" అని కన్నీటి గొంతుతో చెబుతున్నారు.ఇదిలా ఉండగా, ఇంకా అనేక చోట్ల బోగస్ పింఛన్లు కొనసాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిజమైన అర్హులు కార్యాలయాల చుట్టూ తిరుగుతుంటే, అనర్హులకు మాత్రం పింఛన్లు అందుతున్నాయనే విమర్శలు ప్రజల్లో అసంతృప్తిని పెంచుతున్నాయి. ప్రభుత్వం వెంటనే ప్రత్యేక డ్రైవ్ చేపట్టి బోగస్ పింఛన్లను తొలగించి, అర్హులైన వికలాంగులు, సీనియర్ సిటిజెన్లు, వితంతువులకు కొత్త పింఛన్లు మంజూరు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**"ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు గుర్తు చేసుకోవాలి...**

**మా బాధను అర్థం చేసుకోవాలి...**వృద్ధాప్యంలో ఆదుకునే చేయూత కోసం ఇంకా ఎంతకాలం ఎదురు చూడాలి?" అంటూ లబ్ధిదారుల ఆవేదన హృదయాలను కదిలిస్తోంది. చూద్దాం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాప్రతినిధులు మంత్రులు ఈ మధ్యకాలంలో అతి త్వరలోనే కొత్త పింఛన్లను మంజూరు చేస్తామని చెబుతున్నారు. ఆ మాటే నిజము అయితే లబ్ధిదారుల ఆనందానికి అవధులు ఉండవు అనేది 100% వాస్తవమైన స్పందన.

## డిటైల్డ్ ఇంచ్ ఆర్కిటెక్చర్ శుభారంభం

### ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ




**శేరిలింగంపల్లి,మే 18 (వార్తాప్రభ):** చందానగర్ డివిజన్ పరిధిలోని వేమన రెడ్డి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన డీటైల్డ్ ఇంచ్ ఆర్కిటెక్చర్ కార్యాలయాన్ని పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు.ముఖ్యఅతిథిగా హాజరైన ఆరెకపూడి గాంధీ కార్యాలయాన్ని ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు మంత్రిపగడ సత్యనారాయణ, ఓ. వెంకటేష్, రామరాజు, ప్రభాకర్ రెడ్డి, నగేష్, సురేష్ నాయక్, నరేందర్ బల్లా, రమణ రెడ్డి, రాజేందర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## 108 డివిజన్ ప్రజా సమస్యలపై డిప్యూటీ కమిషనర్ కు వినతి




**శేరిలింగంపల్లి,మే 18 (వార్తాప్రభ):**మియాపూర్ 108 డివిజన్ పరిధిలో నెలకొన్న ప్రజా సమస్యలపై డిప్యూటీ కమిషనర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది.ప్రజలకు ఇబ్బందిగా మారిన రోడ్ల దుస్థితి, రోడ్డు రిపేర్ మరియు ప్యాచ్ వర్క్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్,గుండె గణేష్ ముదిరాజ్,జాజి రావు రాము,దర్గా శేఖర్ ముదిరాజ్ పాల్గొన్నారు.ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు తక్షణ చర్యలు తీసుకొని, రోడ్డు రిపేర్ మరియు ప్యాచ్ వర్క్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని వారు కోరారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

## ఈఏపీసెట్‌లో కృష్ణవేణి వికాస్ విజయభేరి!!

- అగ్రికల్చర్, ఫార్మసీ, ఇంజనీరింగ్ విభాగాల్లో ర్యాంకులు
- సన్మాన కార్యక్రమంలో ఘన అభినందనలు




**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 18 (వార్తాప్రభ ప్రతినిధి)** టీజీ ఈఏపీసెట్‌లో గోదావరిఖని కృష్ణవేణి వికాస్ విద్యార్థుల ప్రతిభ మెరిసింది. రాష్ట్రవ్యాప్తంగా విడుదలైన ఫలితాల్లో కళాశాల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించి సంస్థకు మరోసారి కీర్తి తెచ్చిపెట్టారు. అగ్రికల్చర్ మరియు ఫార్మసీ విభాగంలో ఎం. సాత్విక 4585 ర్యాంకుతో ప్రతిభ కనబరచగా, మెహక్ ఫాతిమున్నిసా 21396 ర్యాంకు సాధించింది. ఇంజనీరింగ్ విభాగంలో మహమ్మద్ అజీజ్ 23183, జి. సాయి హర్షిత్ 23675, సిహెచ్. వర్షిత్ 23900 ర్యాంకులు సాధించి సత్తా చాటారు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో విద్యార్థులను ఘనంగా సన్మానించారు. కళాశాల చైర్మన్ డాక్టర్ రవికుమార్ నాగండ్ల మాట్లాడుతూ.. నాణ్యమైన బోధన, క్రమశిక్షణతో కూడిన అకాడమిక్ షెడ్యూల్, ప్రతివారం పరీక్షలు, ప్రత్యేక శిక్షణ తరగతులే ఈ విజయాలకు కారణమన్నారు. ప్రారంభం నుంచే ఈఏపీసెట్ కోచింగ్ అందించడం వల్ల విద్యార్థుల్లో పోటీ ధోరణి పెరిగిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు కూడా ఉన్నత స్థాయి విద్య అందిస్తూ గత 13 ఏళ్లుగా తమ విద్యాసంస్థలు విశ్వసనీయతను నిలబెట్టుకుంటున్నాయని తెలిపారు. కార్యక్రమంలో చైర్మన్ నాగండ్ల జమున రవికుమార్, వైస్ ప్రిన్సిపల్ నర్సింగరావు, అధ్యాపకులు శ్రీనివాస్, మురళి, సుధాకర్, నరేందర్, అనూష, స్రవంతి తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## 41వ డివిజన్‌లో సంక్షేమ పథకాల జల్లు!!

- డ్వాక్రా మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ
- మహిళలు ప్రభుత్వ సంక్షేమ పథకాల భాగస్వాములు
- కార్పొరేటర్ సూర్య



**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 18 (వార్తాప్రభ ప్రతినిధి)**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా డ్వాక్రా మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తూ సోమవారం ఎల్బీనగర్లో 41వ డివిజన్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక కార్పొరేటర్ మార్కపురి సూర్య మాట్లాడుతూ, గత పాలనకు ముగింపు పలికిన మహిళల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన ఆడబిడ్డలకు ప్రభుత్వం నాణ్యతతో కూడిన చీరలను అందించడం హర్షణీయమని పేర్కొన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నాయని, డ్వాక్రా మహిళలు కూడా ప్రభుత్వ పనితీరులో భాగస్వాములై ప్రతి పథకం అర్హులైన వారికి చేరేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, రాణవేణి సుధీర్, నాగరాజు, ఆర్పీలు స్వర్ణలత, భాగ్య, సరోజనతో పాటు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు.

## దళితరత్న అవార్డు గ్రహీతగా నాగుల మల్లేష్‌కు సత్కారం





**కూకట్‌పల్లి,మే 18(వార్తాప్రభ):**ఆల్విన్ కాలనీ సర్కిల్ వెంకటేశ్వర నగర్‌లోని పీజేఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సామాజిక సేవకుడు నాగుల మల్లేష్‌కు "దళితరత్న" అవార్డును ఘనంగా అందజేశారు. ఈ అవార్డును మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య చేతుల మీదుగా ప్రదానం చేశారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీత నాగుల మల్లేష్ మాట్లాడుతూ, తాను చేస్తున్న సేవలను గుర్తించి దళితరత్న అవార్డుతో సత్కరించడం ఆనందంగా ఉందని తెలిపారు. భవిష్యత్తులో మరింత సేవా కార్యక్రమాలు చేపడతానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పర్వత సతీష్ కుమార్, బాష్పాక యాదగిరి, సంజీవరావు, మాల మహానాడు కుల రాజ్యాధికార పార్టీల కన్వీనర్ కొంగర నరహరి, అల్లిబిల్లి కుమారస్వామి, భూషణం, జిల్లా వెంకటేష్, మాల మహానాడు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## బాబుకు మోడీ ఓకే చెబితే జగన్ కి కష్టాలేనా ?

ఏపీలో మరోసారి అధికారం అందుకోవడం కోసం ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఇప్పటి నుంచే కసరత్తు చేస్తున్నారు. ఈసారి కనుక అధికారంలోకి తిరిగి వస్తే ఏపీకి ఉన్న ఒకసారి ఒక పార్టీ మరోసారి మరో పార్టీని గెలిపించే ట్రాక్ రికార్డుని రివర్స్ చేసి రికార్డు సృష్టించవచ్చు అన్నది కూడా ఉంది. అదే సమయంలో వరుసగా రెండోసారి కూడా ఓడిస్తే వైసీపీ రాజకీయ భవిష్యత్తు కూడా ప్రశ్నార్ధకంగా అవుతుందని దాంతో ఏపీలో కూటమి పాలనకు తిరుగు ఉండదని కూడా లెక్కలు వేస్తున్నారు అని అంటున్నారు.ఏపీలో 2029 ఎన్నికల్లో సీట్లు పెరుగుతాయని డీ లిమిటేషన్ జరిగి తీరుతుందని ఇప్పటిదాకా ఆశలు పెట్టుకున్నారు. కానీ గత నెలలో లోక్ సభలో ప్రవేశపెట్టిన బిల్లు వీగిపోవడంతో ఆ అవకాశం అయితే తప్పిపోయింది. ఇక మరోసారి డీలిమిటేషన్ బిల్లు ప్రవేశపెట్టి నెగ్గించాలనుకున్నా అది ఎపుడు ఎలా జరుగుతుంది అన్నది కూడా ఒక చర్చగానే ఉంది. ఈ నేపథ్యంలో చంద్రబాబు ప్లాన్ బీలో ఉన్నట్లుగా చెబుతున్నారు. ఏపీ విభజన చట్టం ప్రకారం చూస్తే తెలంగాణాలోకు ఏపీకి చెరో యాభై సీట్లు అదనంగా పెంచాలని స్పష్టంగా ఉంది. దాని మీద అయితే గత రెండు ఎన్నికల్లోనూ ఎలాంటి డెసిషన్ ని కేంద్ర ప్రభుత్వం తీసుకోలేదు. 2014 నుంచి 2019 దాకా అధికారంలో ఉన్న టీడీపీ దీని మీద ఒత్తిడి తెచ్చినా కూడా అది సాకారం కాలేదు, ఇక 2019 నుంచి 2024 మధ్యలో అధికారంలో వైసీపీ ఉంది. కానీ పెద్దగా సీట్ల పెంపు మీద ఆసక్తిని చూపించలేదని అంటారు. ఇపుడు చూస్తే కూటమి ఏపీలో ఉంది. కేంద్రంలో ఎన్ డీయే ఉంది. పైగా చంద్రబాబు పలుకుబడి అమాంతం పెరిగిన వాతావరణం కనిపిస్తోంది. దాంతో ఈసారి చాన్స్ వదులుకోకూడదని టీడీపీ గట్టిగానే నిర్ణయించుకుంది అని అంటున్నారు.వచ్చే ఎన్నికల్లో రెండు తెలుగు రాష్ట్రాలలో గెలవాలని చూస్తున్న బీజేపీకి కూడా ఈ సీట్ల పెంపు లాభమే అని అంటున్నారు. పైగా తెలంగాణాలోనూ ఎన్డీయేను విస్తరించాలని కేంద్ర బీజేపీ నేతలు భావిస్తున్నారు అని అంటున్నారు. నరేంద్ర మోడీ తాజా హైదరాబాద్ పర్యటనలో చంద్రబాబు పవన్ లని కలిసి మరీ ప్రత్యేకంగా మాట్లాడడంతో తెలుగు రాష్ట్రాల మీద కేంద్రానికి ఎన్నో ఆశలు ఉన్నాయని అర్థం అవుతోంది అని అంటున్నారు.ఇక ఏపీలో 175 సీట్లు కనుక 225 గా మారితే కూటమిదే 2029 ఎన్నికల్లో పైచేయి అయ్యే అవకాశాలు కచ్చితంగా ఉన్నాయని అంటున్నారు. అదేలా అంటే అధికారంలో ఉన్న పార్టీ డీ లిమిటేషన్ చేసుకునే వీలు ఉంటుంది. దాంతో ఎక్కడికక్కడ పునర్ విభజన జరుగుతుంది. ఆ మేరకు అధికార పార్టీకే అది అనుకూలిస్తుంది. అంతే కాదు మరో యాభై సీట్లు పెరిగితే కనుక కూటమి పార్టీలలోని ఆశావహులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సీట్లను సర్దుబాటు చేసేందుకు ఆస్కారం ఉంటుంది. దాంతో ఎలాంటి అసంతృప్తి వ్యక్తం అయ్యే సీన్ ఉండదు, అంతా కలసి ఎన్నికలకు ఒక్కటే మాటగా నిలిచి సమాయత్తం అవుతారు. అదే వైసీపీకి చూస్తే పెరిగిన సీట్ల వల్ల ఇబ్బందులే వస్తాయని అంటున్నారు. దాంతో పాటు కూటమిలో అసంతృప్తి చెలరేగకపోతే అది ఆ పార్టీకి మరింత ఇబ్బంది అవుతుందని కూడా విశ్లేషిస్తున్నారు. మొత్తానికి చూస్తే మోడీ బాబు ప్రతిపాదనకు ఓకే అనేందుకే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అంటున్నారు. దాంతో వైసీపీకి నష్టమేనా అన్న చర్చ సాగుతోంది.

## ఇంధన పొదుపు చర్యలు పాటిద్దాం.

● పాల ఫ్యాక్టరీ నుంచి లెనిన్ సెంటర్ వరకు సైకిల్ పై ప్రయాణం.. ● విజయ డైయిరి చైర్మన్ చలసాని ఆంజనేయులు.





విజయవాడ పశ్చిమ మే 18 :(వార్తా ప్రభ ప్రతినిధి) ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు ప్రతి ఒక్కరం ఇంధన పొదుపు బాట పడదామని కృష్ణ మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు పిలుపునిచ్చారు.. సోమవారం విజయవాడ పాల ఫ్యాక్టరీ నుంచి లెనిన్ సెంటర్ వరకు సిబ్బందితో కలిసి కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు సైకిల్ పై ప్రయాణించి ప్రజలకు ఇందన పొదుపు – ఆరోగ్య భద్రత అంశంపై అవగాహన కల్పించారు. తొలిత పాల ఫ్యాక్టరీ నుంచి ప్రారంభమైన సైకిల్ యాత్ర చిట్టి నగర్ , కొత్తపేట నెహ్రూ చౌక్, మల్లికార్జున పేట మీదుగా రథం సెంటర్, కెనాల్ రోడ్డు, కాళేశ్వరం మార్కెట్ గుండా ఏలూరు రోడ్ లోని లెనిన్ సెంటర్ కు చేరుకుంది. ఈ సందర్భంగా చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ అంతర్జాతీయంగా చమురు సంక్షోభం ముదిరి దేశ ప్రజలపై తీవ్ర ప్రభావం చూపకముందే ప్రజలు మేల్కొనాలని హితవు పలికారు. ఇరాన్ అమెరికా యుద్ధ ప్రభావంతో చమురు, ఎల్ ఎన్ జి, ఎల్ పి జి సరఫరా ప్రభావం తీవ్ర రూపం దాల్చకముందే ప్రతి ఒక్కరూ వారానికి ఒకసారి 'నో వెహికల్ డే' ని పాటించాలని విజ్ఞప్తి చేశారు. సైకిల్ మీద ప్రయాణం అటు ఆరోగ్య భద్రతతో పాటు ఇంధన పొదుపు కి దోహదమవుతుందని గుర్తు చేశారు. ప్రధాని మోదీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు విజయ డైయిరీ ఉద్యోగస్తులందరూ వారానికి ఒకసారి సైకిల్ వినియోగించేలా చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. చలసాని ఆంజనేయులు తో పాటు పాల ఫ్యాక్టరీ సిబ్బంది సైకిల్ యాత్ర లో పాల్గొని జయప్రదం చేశారు.

## జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు

### ఉచితంగా మందుల పంపిణీ....



పెనుగంచిప్రోలు, మే 18( వార్త ప్రభ ) పెనుగంచిప్రోలు లో జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏఎన్ఎం ఆశ వర్కర్లకు నిన్న విజయవాడలో హాస్పటల్లో పరీక్షలు చేయించుకున్న ఏఎన్ఎం ఆశా వర్కర్లకు రెండు నెలలకు సరిపోను ఐరన్ విటమిన్ కాల్షియం రక్తహీనత సంబంధించిన ట్యాబ్లెట్లను సోమవారం అందజేసినారు,ఈ కార్యక్రమంలో పిహెచ్సి డాక్టర్ చైతన్య జయప్రద చారిటబుల్ ట్రస్ట్ కన్వీనర్ కట్టా నరసింహారావు పెనుగంచిప్రోలు మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు సిహెచ్ఓ వేరోనిక ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# ఇంధన మంటలపై వైసీపీ సమరభేరి

● చంద్రబాబు మార్కు పాలనపై 'వైసీపీ' యుద్ధం.. ● ఆటో కార్మికుల పొట్ట గొడుతున్న కూటమి సర్కార్.. ● పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలపై మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పశ్చిమ తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన ● పశ్చిమ ఎమ్మార్వో గారికి వినతిపత్రం సమర్పించిన మాజీ మంత్రి వెలంపల్లి ● కార్లు వాడకండి.. వర్క్ ఫ్రమ్ హోమ్ చేయండి' అనడమేనా చంద్రబాబు నీతి? ● నేరాలు.. పెట్రోల్ ధరల్లో ఏపీ నెంబర్ వన్! - వెలంపల్లి






విజయవాడ పశ్చిమ మే 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నడూ లేనివిధంగా పెట్రోలు, డీజిల్ ధరలను విపరీతంగా పెంచి సామాన్య ప్రజలపై, రైతాంగంపై మరియు రవాణా రంగంపై మోపిన అదనపు భారానికి నిరసనగా, సోమవారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్, మాజీ మంత్రివర్యులు వెలంపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యాధరపురం పశ్చిమ తాసిల్దార్ (ఎమ్మార్వో) కార్యాలయం వద్ద భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పెంచిన ధరలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తాసిల్దార్ కి వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ నిరసన కార్యక్రమంలో నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ఆటో కార్మికులు, మరియు ప్రజలు పాల్గొని కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రీ వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి నాయకుల ద్వంద్వ నీతిని, అబద్ధపు వాగ్దానాలను తీవ్రస్థాయిలో కడిగిపారేశారు. ఎన్నికల ముందు నారా లోకేష్ పాదయాత్రలో పెట్రోల్ బంక్ చూపెట్టి, జగన్ మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం రూ. 28 టాక్స్ వసూలు చేస్తోందని హేళన చేశారు. కూటమి ప్రభుత్వం రాగానే టాక్స్ సగం తగ్గిస్తామని పెద్ద పెద్ద మాటలు చెప్పారు. తీరా అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావస్తున్నా.. మాట నిలబెట్టుకోకపోగా ఈరోజు ఆంధ్ర రాష్ట్రంలో లీటర్ పెట్రోల్ ధరను రూ. 113.62 కు, డీజిల్ ధరను రూ. 101.24 కు పెంచి ప్రజల జేబులు గుల్ల చేస్తున్నారన్నారు.ఈరోజు దేశంలో ఆంధ్ర రాష్ట్రం నెంబర్ వన్ స్థానంలో ఉందంటే.. ఒకటి నేరాలు, ఘోరాలు, అగాయిత్యాలలో, రెండు పెట్రోల్, డీజిల్ రేట్లలో అని ఎద్దేవా చేసారు! ఢిల్లీలో పెట్రోల్ ధర రూ. 97.77, డీజిల్ రూ. 90.67 ఉంటే.. మన రాష్ట్రంలో పెట్రోల్ రూ. 113 పైచిలుకు, డీజిల్ రూ. 101 దాటించి విపరీతంగా దోచుకుంటున్నారన్నారు.ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ ఛార్జీలు, రవాణా ఖర్చులు పెరిగి సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని.. ఈ ఇంధన ధరల పెంపు వారిని మరింత కుంగదీస్తోందని ఎమ్మార్వో కి ఇచ్చిన వినతిపత్రంలో స్పష్టంగా పేర్కొన్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో తెలుగుదేశం, కూటమి నాయకులు పెట్రోలు, డీజిల్ ధరలను తగ్గిస్తామని మేనిఫెస్టోలో ప్రత్యేకంగా హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన వెంటనే ధరలను పెంచడం ప్రజా వ్యతిరేక చర్య, ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేసారన్నారు.ఈ ధరల పెంపు ప్రభావం సమాజంలోని ప్రతి వర్గంపై పడుతోందని, ముఖ్యంగా రైతులకు వ్యవసాయ ఖర్చులు విపరీతంగా పెరుగుతుందన్నారు. ఆటో, క్యాబ్, లారీ డ్రైవర్ల జీవనోపాధి దెబ్బతింటదన్నారు. బస్సు ఛార్జీలు, రవాణా వ్యయాలు పెరిగి నిత్యావసరాల ధరలు మరింత పెరిగే ప్రమాదం ఉందన్నారు. ఉద్యోగులు, చిన్న వ్యాపారులు, మధ్యతరగతి కుటుంబాల నెలవారీ ఖర్చులు అదుపు తప్పుతున్నాయన్నారు. సామాన్య ప్రజల జీవనం మరింత కష్టసాధ్యంగా మారుతోందన్నారు.మేనిఫెస్టోలో పెట్రోల్, డీజిల్ ధరలు నియంత్రిస్తామని అబద్ధాలు చెప్పారన్నారు. మద్యం ధరలను నియంత్రిస్తామని చెప్పి, ఈరోజు బెల్ట్ షాపుల ద్వారా ఇళ్ల పక్కనే మద్యం దొరికేలా చూస్తున్నారన్నారు. చంద్రబాబు గారేమో ప్రజలకు నీతి కబుర్లు చెబుతూ 'కార్లు వాడకండి, వర్క్ ఫ్రమ్ హోమ్ చేయండి' అని సలహాలిస్తున్నారని, కానీ వాళ్ళు మాత్రం స్పెషల్ ఫ్లైట్లలో తిరుగుతూ ప్రజల సొమ్మును విపరీతంగా వృథా చేస్తున్నారన్నారు. ప్రతి నెల 1వ తేదీన ఇచ్చే పెన్షన్ల పంపిణీ లాంటి నిరంతర ప్రక్రియకు కూడా కోట్ల రూపాయల ప్రచార ఖర్చు పెడుతున్నారన్నారు. వాహనదారుల పై భారీ చలానాలు వేసి డబ్బులు వసూలు చేయడం.. ఇదేనా చంద్రబాబు మార్కు సంపద సృష్టి అని ప్రశ్నించారు.రాష్ట్రంలో క్రైమ్ రేట్ విపరీతంగా పెరిగిందని, హోం మంత్రి అనిత , లా అండ్ ఆర్డర్ పైన దృష్టి పెట్టాలని, మీ పరిపాలన ఎంత చండాలంగా ఉందో ఆలోచించుకోవాలన్నారు.పెంచిన ఈ రేట్ల ద్వారా రాష్ట్ర ప్రజలపై ప్రతి సంవత్సరం ఏకంగా రూ. 3,391 కోట్ల రూపాయల అదనపు భారం పడే అవకాశం ఉందన్నారు. రోజుకు పెట్రోల్ మీద రూ. 3.29 కోట్లు, డీజిల్ మీద రూ. 6 కోట్లు.. అంటే సుమారుగా రోజుకు రూ. 10 కోట్ల రూపాయలను పేద ప్రజల జేబులు నుండి ఈ కూటమి ప్రభుత్వం దోచుకుంటోందన్నారు. మంత్రులు కేవలం ఒక్కరోజు మీడియా వీడియోల కోసం సైకిల్ తొక్కి నిరసన నాటకాలు ఆడుతున్నారన్నారు. గన్నవరం ఎయిర్‌పోర్టులో ప్రతి మంత్రికి ఒక స్పెషల్ ఫ్లైట్ సిద్ధంగా ఉంటుందని, ప్రజల సొమ్ముకు అకౌంటబిలిటీ ఉన్న ఒక్క మంత్రి కూడా ఈ క్యాబినెట్‌లో లేరన్నారు.పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలను తక్షణమే తగ్గించాలని, ఇంధనాలపై రాష్ట్ర ప్రభుత్వం విధిస్తున్న అదనపు పన్నులను పునఃసమీక్షించి, ఆ అదనపు భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని, ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేయాలన్నారు. ధరల పెరుగుదల వల్ల సామాన్య ప్రజలపై పడుతున్న భారాన్ని తగ్గించే చర్యలు చేపడుతూనే.. రైతులు, ఆటో కార్మికులు, రవాణా రంగ కార్మికులకు ప్రత్యేక ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేసారు.ఎన్నికల ముందు, పాదయాత్ర చేసేముందు అబద్ధాలు చెప్పుకుంటూ ఓట్లు అడిగారని, ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, లేదంటే గనుక ఆరోజు మేము చెప్పింది అబద్ధం, మేము తప్పు చేశామని చంద్రబాబు, నారా లోకేష్, పవన్ కళ్యాణ్ లు ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెంచిన ధరలను వెనక్కి తీసుకోని పక్షంలో, ప్రజల తరపున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మరింత విస్తృత స్థాయిలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ ఇంధన ధరలు తగ్గించేంత వరకు ఆటో కార్మికులకు, రవాణా రంగానికి, ప్రతి సామాన్యుడికి తోడుగా ఉండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని వెలంపల్లి శ్రీనివాసరావు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు ఎండి రుహుల్లా, మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, మాజీ చైర్మన్లు షేక్ అసిఫ్, బండి పుణ్యశీల, కర్నాటి రాంబాబు, మనోజ్ కొఠారి, తోలేటి శ్రీకాంత్, గౌస్ మొహిద్దీన్, మాజీ కార్పొరేటర్లు మండెపూడి ఛటర్జీ, యరడ్ల ఆంజనేయరెడ్డి, ఇర్ఫాన్, శిరంశెట్టి పూర్ణచంద్రరావు, యలకల చలపతిరావు, తాంగెళ్ల రామచంద్రరావు, టెలిఫోన్ అడ్వైజరి మెంబర్ తనబుద్ది శేఖర్ రెడ్డి, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, క్లస్టర్ మరియు డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమాజానికి సేవ చేస్తాం.

- హిందూ హైస్కూల్స్ కమిటీ ప్రధాన కార్యదర్శి గోపిశెట్టి మల్లయ్య.










విజయవాడ పశ్చిమ మే 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)వ్యాపార రంగంలో అత్యున్నత స్థానంలో ఉన్న తాము సమాజానికి సేవ చేయాలన్న తలంపుతోనే విద్యాసంస్థలను అభివృద్ధి చేస్తున్నట్లు ఎస్ కె పి బి బి హిందూ హైస్కూల్స్ కమిటీ ప్రధాన కార్యదర్శి గోపిశెట్టి మల్లయ్య చెప్పారు. కొత్తపేటలోని ఎస్ కె పి వి వి హిందూ హైస్కూల్లో 2026 పదవ తరగతి పరీక్షల్లో 500 మార్కుల దాటిన 15 మంది విద్యార్థులను, వారి తల్లిదండ్రులను హిందూ హైస్కూల్స్ కమిటీ పురస్కార సత్కార కార్యక్రమాన్ని సోమవారం హిందూ హైస్కూల్లో నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గోపిశెట్టి మల్లయ్య మాట్లాడుతూ వృత్తినే దైవంగా భావించే ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నంతవరకు ఎస్ కే పి వి వి హిందూ హై స్కూల్ కమిటీ దేదీప్యమానంగా వెలుగవందుతుందన్నారు. హిందూ హైస్కూల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ అన్నం రామకృష్ణారావు, కోశాధికారి డాక్టర్ గోళ్ల బాబా విజయ్ కుమార్, పాఠశాల సెక్రటరీ కె.ఎల్.బి మోహనరావు మాట్లాడుతూ తమ విద్యాసంస్థల్లో కేజీ నుంచి పీజీ వరకు అత్యున్నత నాణ్యత ప్రమాణాలతో విద్య బోధన సాగిస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు. ఇటీవల ఉయ్యూరులో జరిగిన సిఎటిసి ఎన్సిసి క్యాంపులో బెస్ట్ ఎన్సిసి ఆఫీసర్, డ్రిల్, రేంజ్ ఫైరింగ్, అత్యుత్తమ డాన్స్ ప్రదర్శనలో బహుమతులు సాధించిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏబీఎన్ కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ తూని కుంట్ల శ్రీనివాస్, హిందూ హై స్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ అధికారి డాక్టర్ వి నారాయణరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంచర్ల శ్రీనివాసరావు, ఉపాధ్యాయుల ప్రతినిధి బి.బ్రహ్మేశ్వర రావు, సీనియర్ ఉపాధ్యాయులు కొంచెం శ్రీనివాస్, డాక్టర్ ఎస్ వెంకటేశ్వరరావు, జే ఆనందకుమార్, రాజశేఖర్, జితేంద్ర, . అరుణకుమారి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్సీ సప్లిమెంటరీ, ఏపీఓఎస్ఎస్ పరీక్షలు

జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి : డీఈఓ యు.వి సుబ్బారావు.



మచిలీపట్నం మే 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)కృష్ణా జిల్లాలో ఎస్ఎస్సీ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు–2026తో పాటు ఏపీఓఎస్ఎస్ (ఎస్ఎస్సీ , ఇంటర్మీడియట్) పరీక్షల నిర్వహణకు అన్ని ముందస్తు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి యు.వి సుబ్బారావు తెలిపారు. మే 25 నుంచి జూన్ 4 వరకు ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 3313 మంది ఎస్ఎస్సీ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ విద్యార్థులు, 575 మంది ఏపీఓఎస్ఎస్ ఎస్ఎస్సీ విద్యార్థులు, 1103 మంది ఏపీఓఎస్–ఎస్ ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని చెప్పారు. పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో 17 ఎస్ఎస్సీ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షా కేంద్రాలు, 5 ఏపీఓఎస్ఎస్ పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు సోమవారం జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో పోలీసు శాఖ, రెవెన్యూ శాఖ, ఆర్టీసీ, పోస్టల్ శాఖ, విద్యుత్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, రవాణా శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొని పరీక్షల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై చర్చించారు.పరీక్షా కేంద్రాల వద్ద భద్రత, విద్యార్థులకు రవాణా సౌకర్యం, విద్యుత్ సరఫరా, వైద్య సహాయం తదితర అంశాలపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

## 'అప్నా' నూతన ప్రధానకార్యదర్శిగా డా. రసిక్ సంఘ్వీ ఎన్నిక



విజయవాడ పశ్చిమ మే 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)రాష్ట్రంలో మే 17వ తేదీ జరిగిన అప్నా ఎలక్షన్ కమిషన్ నిర్వహించించిన ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ హాస్పిటల్స్, నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్(అప్నా) రాష్ట్ర నూతన ప్రధానకార్యదర్శిగా విజయవాడలో ప్రముఖ వైద్యులైన డాక్టర్ రసిక్ సంఘ్వీ ఎన్నికయ్యారు. మరియు అధ్యక్షుడిగా డాక్టర్ టీవీ రమణమూర్తి, ప్రెసిడెంట్ ఎలక్ట్ గా డాక్టర్ పద్మావతి నాయుడు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా డాక్టర్ కిరణ్ కుమార్(జోన్–1), డా.ఎం.వీరయ్యచౌదరి(జోన్–2), డా.లింగా అభిషేక్(జోన్–3), ఆర్థిక కార్యదర్శిగా డా.బి.హనుమయ్య , సంయక్త కార్యదర్శిగా డా.ఎస్.దినేష్ రెడ్డి, ప్రాంతీయ సంయుక్త కార్యదర్శిగా డా.బి.శిరీషారాణి(జోన్ – 1), డా.ఎ.ప్రశాంతి (జోన్ –2), డా.బీజీ రాహుల్(జోన్– 3) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎలక్షన్ కమిషనర్ డా.త్యాగరాజరెడ్డి( ప్రొద్దుటూరు), డా.మధుసూధనశర్మ (విజయవాడ), డా.కళ్యాణచక్రవర్తి(కాకినాడ)గార్ల ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్రంలో ఈ ఎన్నికలు నిర్వహించటం జరిగింది.ఈ సందర్భంగా ప్రధానకార్యదర్శిగా ఎన్నికైన డా. రసిక్ సంఘ్వీ మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కలుగజేసిన 'అప్నా'లోని ప్రతి సభ్యునికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలియచేశారు. భవిష్యత్తులో 'అప్నా' ని బలోపేతం చేయడానికి తనవంతుగా కృషి చేస్తానని తెలియచేశారు.

## శాఖధిపతులు స్వయంగా ప్రజల ఫిర్యాదులను పరిశీలించాలి

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



విజయవాడ పశ్చిమ మే 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)ప్రజలకు శాశ్వతమైన పరిష్కారాలు అందించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం అన్నారు. సోమవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను నిర్వహించారు. ప్రధాన కార్యాలయం తో పాటు జోనల్ కార్యాలయాల్లో జరిగే ప్రజా ఫిర్యాదులను పరిష్కార వేదికను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షిస్తూ మూడు కార్యాలయాల అధికారులతో గతవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో పరిష్కరించిన దరఖాస్తులపై సమీక్షించారు. మున్సిపల్ సేవల కోసం ప్రత్యేకంగా రూపొందించిన పురమిత్ర యాప్ లో స్వీకరించిన ఫిర్యాదులను, అధికారులు పరిష్కరించిన తీరును సమీక్షించారు. ఎప్పటికప్పుడు పురమిత్ర ఫిర్యాదులను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పరిష్కరించిన ప్రతి ఫిర్యాదులో నాణ్యమైన, శాశ్వతమైన పరిష్కారం అందించాలని, ప్రజలకు పరిష్కారం చూపించాలే తప్ప వేరే శాఖపై సమస్యను మళ్లించకూడదని అధికారులను హెచ్చరించారు. శాఖలన్నీ సమన్వయంతో పని చేయాలని వచ్చిన ప్రతి ఫిర్యాదు శాఖల సమన్వయంతో పరిష్కరించాలని కమిషనర్ అన్నారు. ఈ సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజలు తీసుకువచ్చిన ఫిర్యాదులను, శాఖధిపతులు స్వీకరించారు. ప్రతి ఫిర్యాదుదారులకు తమ స్వయంగా వచ్చి పరిశీలించి శాశ్వతమైన పరిష్కారాన్ని తీసుకొచ్చే విధంగా చూస్తామని తెలియపరిచారు. ఈ సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 18 ఫిర్యాదులు అందగా అందులో పట్టణ ప్రణాళిక సంబంధించినవి 9, ఇంజనీరింగ్ 5, రెవిన్యూ 1, పబ్లిక్ హెల్త్ 2, ఎస్టేట్ 1 మొత్తం కలిపి 18 ఫిర్యాదులను అందుకున్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు డాక్టర్ డి. చంద్రశేఖర్, ఏ. రవీంద్రరావు, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, చీఫ్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ (ఇంచార్జ్) సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) సృజన, పర్యవేక్షణ ఇంజనీర్ (వర్క్స్) చంద్రశేఖర్, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, అకౌంట్స్ ఆఫీసర్ బి. సత్యనారాయణమూర్తి, ఎస్టేట్ ఆఫీసర్ ఏ. శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు గోపాలకృష్ణ, ప్రభాకర్, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ డి. హరీష్, బయాలజిస్ట్ ఏజే సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్-డీజిల్ ధరల పెంపుపై వైసీపీ ఫైర్

సైకిల్ రిక్షా, ఎడ్లబండ్లతో నిరసనకు దిగిన పేర్ని కిట్టు.




మచిలీపట్నం మే 18 :(వార్తా ప్రభ ప్రతినిధి) మచిలీపట్నం పెట్రోల్, డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ వైసీపీ నేతలు వినూత్నంగా ఆందోళన చేపట్టారు. మచిలీపట్నం వైసీపీ ఇన్‌చార్జ్ పేర్ని కిట్టు ఆధ్వర్యంలో సైకిల్ రిక్షాలు, ఎడ్లబండ్లతో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఇంధన ధరల భారంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ధరలను తగ్గించాలి అంటూ పేర్ని కిట్టు ప్రభుత్వాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. సైకిల్ రిక్షాలు, ఎడ్లబండ్లతో ర్యాలీ చేపట్టిన కలెక్టర్ కార్యాలయం ధర్నా చౌక్ వరకు ప్రదర్శనగా వెళ్లారు ప్రజల దృష్టిని ఆకర్షించారు. పెరుగుతున్న ధరలతో మధ్యతరగతి, కార్మికులు, రైతులపై అదనపు భారం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని సంస్థలను ప్రైవేటు పరం చేసే పనిగా పెట్టుకుందని అలాంటి చర్యలు చేపడితే ఆందోళన తప్పదని పేర్ని కిట్టు హెచ్చరించారు.

# జాతీయ స్థాయిలో విఎంసి వ్యర్థ పదార్థాల నిర్వహణ విధానంపై ప్రదర్శన

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ మే 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జాతీయ స్థాయిలో విఎంసి వ్యర్థ పదార్థాల నిర్వహణ విధానంపై ప్రదర్శన ఇవ్వనున్నారు విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర. సోమవారం ఉదయం ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ భారత్‌కు సంబంధించిన జాతీయ స్థాయి వీడియో కాన్ఫరెన్స్‌లో శాఖాధిపతులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహించనున్న జాతీయ స్థాయి సమావేశంలో వివిధ నగర పాలక సంస్థల కమిషనర్లు సమర్పించాల్సిన అంశాలపై సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా నగరాల్లో అమలు చేస్తున్న పారిశుధ్య నిర్వహణ, వ్యర్థ పదార్థాల శాస్త్రీయ నిర్వహణ, ప్రజల భాగస్వామ్యంతో చేపడుతున్న స్వచ్ఛత కార్యక్రమాలు, సుస్థిర పట్టణ అభివృద్ధి వంటి అంశాలపై ప్రదర్శనలు ఇవ్వాలని కేంద్ర మంత్రిత్వ శాఖ సూచించింది. అందులో భాగంగా విజయవాడ నగరపాలక సంస్థ తరఫున కమిషనర్ ధ్యానచంద్ర నగరంలో అమలు చేస్తున్న సమగ్ర వ్యర్థ పదార్థాల నిర్వహణ విధానం, చెత్త సేకరణలో ఆధునిక సాంకేతికత వినియోగం, మూలస్థాయిలోనే చెత్త వర్గీకరణ, రీసైక్లింగ్ విధానాలు, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు వంటి అంశాలను జాతీయ స్థాయిలో ప్రదర్శించనున్నారు. విజయవాడ నగరపాలక సంస్థ స్వచ్ఛత, పారిశుధ్య రంగాల్లో చేపడుతున్న వినూత్న కార్యక్రమాలు దేశవ్యాప్తంగా ఇతర స్థానిక సంస్థలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని కమిషనర్ పేర్కొన్నారు. జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన స్థానిక సంస్థలు తమ ఉత్తమ విధానాలను పరస్పరం పంచుకోవడం ద్వారా దేశవ్యాప్తంగా పారిశుధ్య ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని ఆయన అన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్లు డాక్టర్ డి. చంద్రశేఖర్, ఏ. రవీంద్రరావు, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, చీఫ్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ (ఇంచార్జ్) సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) సృజన, పర్యవేక్షణ ఇంజనీర్ (వర్క్స్) చంద్రశేఖర్, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, అకౌంట్స్ ఆఫీసర్ బి. సత్యనారాయణమూర్తి, ఎస్టేట్ ఆఫీసర్ ఏ. శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు గోపాలకృష్ణ, ప్రభాకర్, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ డి. హరీష్, బయాలజిస్ట్ ఏజే సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## డొక్కు రమేష్ కు ఘన నివాళు లర్పించిన యార్లగడ్డ సతీష్ బాబు



**గన్నవరం, మే 18 :(వార్తా ప్రభ ప్రతినిధి):**మానికొండ గ్రామానికి చెందిన టీడీపీ కుటుంబ సభ్యులు, హైస్కూల్ వైస్ చైర్మన్ డొక్కు రమేష్ మరణించారు. విషయం తెలుసుకున్న ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు సోదరులు యార్లగడ్డ సతీష్ బాబు డొక్కు రమేష్ నివాసానికి చేరుకుని ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం

**- జిల్లా ఎస్పీ వి .విద్యాసాగర్ నాయుడు.**



**మచిలీపట్నం మే 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ వి .విద్యాసాగర్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా లో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 40 ఫిర్యాదులను ఎస్పీ స్వయంగా స్వీకరించారు. కుటుంబ కలహాలు, భర్త/అత్తింటి వేధింపులు, భూ వివాదాలు, ఆర్థిక మోసాలు ఇతర సామాజిక సమస్యలకు సంబంధించిన అర్జీలను ఎస్పీ స్వయంగా స్వీకరించి, ఫిర్యాదుదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి, బాధితులకు చట్టపరిధిలో త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు ఎటువంటి భయం లేకుండా తమ సమస్యలను పోలీసు శాఖ దృష్టికి తీసుకురావాలని, ప్రతి ఫిర్యాదుపై పారదర్శకంగా విచారణ నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ ప్రజలకు భరోసా కల్పించారు.

## హెల్మెట్ ప్రాణం కాపాడింది

**బైక్ పైనుండి జారిపడి హెల్మెట్ ధరించడం తో క్షేమంగా బయటపడ్డాడు**

**హెల్మెట్ ప్రాణాలు కాపాడుతుందని మరోసారి నిరూపితం ట్రాఫిక్ ఆర్ ఐ కృష్ణ**



**ఇబ్రహీంపట్నం, మే 18 (వార్తా ప్రభ ప్రతినిధి):**అకస్మాత్తుగా బైకు పైనుండి పడ్డ హెల్మెట్ ఉండటంతో ప్రాణాలతో బయటపడ్డాడు ద్విచక్ర వాహనదారుడు. లభించిన సమాచారం మేరకు మూలపాడు సమీపంలో రాజు అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై కోదాడ నుండి విజయవాడ వైపు వెళ్తు, మూలపాడు వద్దకు రాగానే వాహనం అదుపుతప్పి డివైడర్ ను ఉంది. ప్రమాదం జరిగిన తీవ్రతకు బైక్ పైనున్న రాజు డివైడర్‌పై పడ్డారు. తల నేరుగా డివైడర్‌కు తగిలింది. హెల్మెట్ ధరించడమే కాకుండా, దాని క్లిప్‌ను సక్రమంగా పెట్టుకోవడంతో తలకు ఎలాంటి గాయం కాకుండా సురక్షితంగా ప్రాణాలతో బయటపడ్డారు. సంఘటన జరిగిన తీరు తెలుసుకున్న ట్రాఫిక్ ఆర్ ఐ కృష్ణ బాధితున్ని పలకరించే పలకరించి అభినందించారు. హెల్మెట్ ధరించడం వలన సురక్షితంగా బయటపడినట్లు బాధితులు ద్వారా వీడియో మెసేజ్ అందించారు.

# చేతి వృత్తి దారుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి.






**విజయవాడ పశ్చిమ మే 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎంతో వృత్తి నైపుణ్యంతో తరతరాలుగా సమాజానికి సేవలందిస్తూ రాష్ట్రంలో 28 రకాలకు పైగా ఉన్న చేతి వృత్తి దారు లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తక్షణమే పూనుకోవాలని చేతి వృత్తి దారుల సమాఖ్య ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామాంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం చేతి వృత్తి దారుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు విజయవాడలో గాంధీనగర్ లో ఉన్న విజయవాడ సెంట్రల్ తహసిల్దార్ కార్యాలయం ఎదుట సమాఖ్య ఎన్టీఆర్ జిల్లా ఆధ్వర్యంలో సమాఖ్య జిల్లా అధ్యక్షులు తాడి పైడయ్య అధ్యక్షతన జరిగిన "ధర్నా"ను ఉద్దేశించి సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామాంజనేయులు మాట్లాడుతూ ఎన్నికలముందు అధికారంలోకి రావడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి గత ప్రభుత్వం కన్నా భిన్నంగా చేతి వృత్తి దారులను ఆదుకుంటామని చెప్పి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ చేతి వృత్తి దారులకు ఇచ్చిన హామీలు ప్రధానంగా పట్టణాల్లో రెండు సెంట్లు,గ్రామాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలం,ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇస్తామని, గత ప్రభుత్వం కంటే ఎక్కువగా 62 కుల,వృత్తుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి వృత్తిదారులకు రుణాలు ఇస్తామన్న హామీ, 50 సంవత్సరాలు నిండిన చేతి వృత్తి దారులకు పెన్షన్లు,ఉచిత విద్యుత్ సౌకర్యం నేటికీ అమలు కాలేదు ప్రజల ఓట్లతో గద్దెనెక్కి పేదలకు చేతి వృత్తి దారులకు ఇచ్చిన హామీలు పక్కనపెట్టి నగర పట్టణాల్లో అత్యంత విలువైన భూములను ప్రభుత్వ భూములను కారుచౌకగా దారాదత్తం చేయడం చేతి వృత్తి దారులను విస్మరించడం కాదా? అని ప్రశ్నించారు. మారిన నూతన సాంకేతిక యంత్ర పరికరాలను కొనుగోలు చేయలేక, కొనడానికి ప్రభుత్వాలు సహకరించకపోవడం వల్ల డబ్బున్న కార్పొరేట్ కంపెనీలు సాంప్రదాయ చేతి వృత్తులలోకి చొరబడి చేతి వృత్తులును కబళించడం వల్ల చేతి వృత్తిదారులు తమ వృత్తులను వదిలి ఉపాధి కోల్పోయి ఇతర వ్యాపకాలకు వెళుతున్నారు. మరో వైపు చేతి వృత్తి దారులు తయారుచేసిన ఉత్పత్తులకు రాష్ట్ర ప్రభుత్వం మార్కెట్ సౌకర్యం కల్పించడంలో ఘోరంగా విఫలమైంది. చేతి వృత్తి దారులకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు సౌకర్యం ఇచ్చిన హామీ కూడా అందరికీ వర్తింపచేయడం లేదు. అందుకే ఇప్పటికైనా చేతి వృత్తిదారులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. అనంతరం చేతి వృత్తిదారులకు తక్షణమే వృత్తుల కార్పొరేషన్ల ద్వారా ఆదరణ పథకం కింద ప్రతి చేతి వృత్తి దారునికి ఐదు లక్షల రూపాయలు తగ్గకుండా 90 శాతం సబ్సిడీతో స్వంత పూచి కత్తు తో రుణాలు ఇవ్వాలని,50 సంవత్సరాలు నిండిన చేతి వృత్తి దారులకు పెన్షన్లు మంజూరు చేయాలని, చేతి వృత్తి దారులకు 200 యూనిట్ల ఉచిత కరెంటు సౌకర్యం అందరికీ వర్తింపచేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్వో కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ కు మెమరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు బుద్ధారపు వెంకట్రావు , చేతి వృత్తి దారుల సమాఖ్య ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచాకుల శ్రీనివాసరావు, కార్యనిర్వాహక అధ్యక్షులు బివి ఆంజనేయులు,జిల్లా ఉపాధ్యక్షులు మోకా దుర్గారావు జే.నాగ బాబు, కొడాలి ఆనంద్ రావు, వెంకట్రామయ్య,డి హెచ్ పి ఎస్ నగర ప్రధాన కార్యదర్శి సంగుల పేరయ్య,, ఏఐటి యు సి నగర నాయకులు కొట్టు రమణారావు,నగర నాయకులు కొండపల్లి కృష్ణ ,సిహెచ్ ఎల్ మారుతి,చాక తిలక్ వర్మ,కొరవి చిన్నారావు సిహెచ్ విజయ ప్రకాష్, వెంకటరత్నం పీ.కామ రాజ్ తదితరులు పాల్గొన్నారు..

# జనసైనికుడికి 20,000 రూ ఆర్థిక సహాయం

**జనసేన పార్టీ నాయకులు చదలవాడ హరీష్**



**ఆత్మకూరు మే 18 (వార్తాప్రభ)** ఆత్మకూరు నియోజకవర్గంలోని మర్రిపాడు మండల జనసేన పార్టీ అధ్యక్షురాలు ప్రమీల ఓరుగంటఅనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తకు రూ.20 వేల ఆర్థిక సహాయం సేవే జనసేన సిద్ధాంతమని మరోసారి నిరూపణ చేసుకున్నారు ఆత్మకూరు నియోజకవర్గంలో జనసేన పార్టీ సేవా కార్యక్రమాలు మరోసారి ప్రజల హృదయాలను గెలుచుకున్నాయి. మర్రిపాడు మండలానికి చెందిన జనసేన కార్యకర్త కన్నెమరకల వెంకట రమణయ్య అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న వెంటనే యువ నాయకుడు చదలవాడ హరీష్ కుమార్ స్పందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఏపీ టిడ్కో చైర్మన్ శ్రీ వేములపాటి అజయ్ కుమార్ సూచనల మేరకు ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకుడు చదలవాడ హరీష్ కుమార్ జిల్లా మండల నాయకుల సహకారంతో మర్రిపాడు మండల అధ్యక్షురాలు ఓరుగంటి ప్రమీలా ఆధ్వర్యంలో రమణయ్యకు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం రూ.20,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా చదలవాడ హరీష్ కుమార్ మాట్లాడుతూ "జనసేన పార్టీ కార్యకర్తల కోసం ఎప్పుడూ అండగా నిలుస్తుంది. కష్టకాలంలో ప్రతి కార్యకర్త కుటుంబ సభ్యుడిలా భావించి తోడుంటాం. సేవ చేయడమే జనసేన లక్ష్యం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకుడు పసుపులేటి శ్రీరాం సంగం మండల సీనియర్ నాయకుడు దాడి భాను కిరణ్ అనసముద్రంపేట మండల అధ్యక్షుడు అక్బర్ బాషా చిన్న జనసేన నజీర్ భాషా తమటం నారాయణ రెడ్డి మంచాల వసంత రాయుడు కూరాకు శైలేంద్ర కుమార్ కన్నెమరకల హరికృష్ణ తెలుగుదేశం పార్టీ నాయకులు కన్నెమరకల రమణయ్య తోడేటి నరేష్ అనంతసాగరం మండల నాయకులు ముత్తంశెట్టి కృష్ణ ముద్దులూరు బుజ్జి రాజు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యకర్త కష్టంలో ఉంటే ముందుండేది జనసేనసేవలోనే నిజమైన నాయకత్వం ఉందని మరోసారి నిరూపించిన చదలవాడ హరీష్ కుమార్ కి జనసైనికుల అభినందనలు వెల్లువెత్తుతున్నాయి

# పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి

**నాడు ధరలు తగ్గిస్తామని చిలక పలుకులు పలికిన కూటమి నాయకులు నేడు నోరు మెదపరేంటి**

**జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు**



**జగ్గయ్యపేట మే 18 (వార్తప్రభ)** సోమవారం రాష్ట్రవ్యాప్తంగా పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని పార్టీ ఆదేశాల మేరకు జగ్గయ్యపేట పట్టణంలోని నియోజకవర్గ వైఎస్ఆర్సిపి కార్యాలయం నుంచి తాసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కార్యాలయం వద్ద శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు, అనంతరం స్థానిక ఎమ్మార్వో కి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేసిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ సీపీ అధికారంలో ఉన్నప్పుడు ఏపీ.కర్ణాటక సరిహద్దులో ఉన్న పెట్రోల్ బంకుల వద్దకు టీడీపీ నాయకులు వెళ్లి బాదుడే బాదుడు అంటూ సెల్ఫీలు దిగారు తాము అధికారంలోకి వస్తే వ్యాట్, అదనపు సుంకాలు తీసేస్తామని మైకు దొరికిన చోటల్లా మాట్లాడారు కానీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావొస్తోంది. ఎందుకు వ్యాట్, ఇతర సెస్ లను రద్దు చేయలేదు పైగా దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం గతంలో వ్యాట్ సుంకాలను తగ్గిస్తే ఏపీలో మాత్రం వాటిని తగ్గించలేదు ప్రజల నెత్తిన భారం మోపుతూనే ఉన్నారు అన్ని రాష్ట్రాల్లో కెల్లా ఏపీలో పెట్రోలు, డీజిల్ రేట్లు అత్యధికంగా ఉన్నాయి. రాష్ట్రంలో అత్యధిక కాలం సీఎంగా ఉన్న చంద్రబాబు వీటి ధరలను పెంచుతూ వచ్చారు ఇప్పుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, నారా లోకేష్, టీడీపీ నాయకులు పెట్రోల్ బంకుల వద్దకు వెళ్లి ధరలను చూపిస్తూ సెల్ఫీ దిగే ధైర్యం లేదా బాదుడే బాదుడు అని ఇప్పుడు మీరు చెప్పరేంటి అని అన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్, పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించి సామాన్య ప్రజల్ని వెసులుబాటు కల్పించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజున్నిసా, మండల పార్టీ అధ్యక్షులు బూడిద నర్సింహారావు, రాష్ట్ర అధికార ప్రతినిధి వేల్పుల రవికుమార్, రాష్ట్ర ఎంపీపీ సంఘాల అధ్యక్షులు మార్కపుడి గాంధీ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మండవ శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శ్యామల్, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి దర్శనాల వెంకటరమణ, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి శివరాత్రి పృథ్వీరాజ్, జిల్లా అధికార ప్రతినిధి చింతకుంట్ల వెంకటరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొత్తపల్లి పెంటయ్య, జిల్లా యువజన విభాగ ఉపాధ్యక్షులు బజార్ సాయి, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి గొర్రెపాటి బుల్లయ్య, జిల్లా పంచాయతీ రాజ్ కార్యదర్శి శీలం మంగారావు, జిల్లా రైతు విభాగ కార్యవర్గ సభ్యులు మోరే దుర్గాప్రసాద్, జిల్లా మహిళా విభాగ కార్యవర్గ సభ్యులు ఆదోని సుజాతా, నియోజకవర్గ, మండల, గ్రామ, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఎదుటే పురుగుల మందుతో మహిళ ఆత్మహత్యాయత్నం..



**మచిలీపట్నం మే 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణాజిల్లా మచిలీపట్నం కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన "మీకోసం" కార్యక్రమంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తన అక్క మృతి కేసులో న్యాయం జరగలేదని ఆరోపిస్తూ అద్దంకి సంధ్యారాణి (30) కలెక్టర్ ఎదుటే పురుగుల మందు తాగేందుకు యత్నించడం కలకలం రేపింది. సమావేశ మందిరంలో అర్జీ సమర్పిస్తున్న సమయంలోనే సంధ్యారాణి తన వెంట తెచ్చుకున్న పురుగుల మందు డబ్బాను బయటకు తీసి తాగేందుకు ప్రయత్నించగా, అక్కడే అప్రమత్తమైన పోలీసులు వెంటనే స్పందించి ఆమె చేతిలోని డబ్బాను లాక్కొని బయటకు తీసుకువచ్చారు. దీంతో అక్కడ ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తన అక్క సుదగాని సుదారాణి మృతి వెనుక అనుమానాస్పద పరిస్థితులు ఉన్నాయని, అయితే ఆ ఘటనను ఆత్మహత్యగా చూపిస్తూ కేసును తప్పుదారి పట్టిస్తున్నారని సంధ్యారాణి ఆరోపించారు. కొంతమంది పెద్దమనుషులు డబ్బులు తీసుకుని నిజాలను దాచిపెడుతున్నారని కూడా ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ విషయంపై ఇప్పటికే పలుమార్లు అధికారులకు, పోలీసులకు అర్జీలు ఇచ్చినా ఎవరూ పట్టించుకోలేదని ఆమె వాపోయింది. మృతురాలికి ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారని, వారికి న్యాయం జరగాలంటే కేసుపై మళ్లీ సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ ఘటన అనంతరం పోలీసులు సంధ్యారాణిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనతో "మీకోసం" కార్యక్రమంలో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

## ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**- నేషనల్ మజ్దూర్ యూనియన్.**



**మచిలీపట్నం మే 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ ( ఏపీపీటిడి) ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ కీలక డిమాండ్లు చేసింది. ఈ నెల మే 20, 21 తేదీలలో ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చింది. సంఘం ప్రధాన డిమాండ్లలో విద్యుత్ బస్సులను ప్రభుత్వం లేదా ఆర్టీసీ ద్వారా కొనుగోలు చేసి, సిబ్బందితోనే నిర్వహించే విధానం అమలు చేయాలని కోరింది. స్త్రీ శక్తి బస్సుల్లో "జీరో టికెట్" విధానాన్ని నిలిపివేసి, సాధారణ టికెట్ వ్యవస్థ అమలు చేయాలని, దీంతో సిబ్బందిపై పనిభారం తగ్గుతుందని తెలిపింది. అలాగే పిఆర్సి కమిటీని వెంటనే నియమించి ఐ ఆర్ ను ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలు, అరియర్స్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్లు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈనెల 13వ తేదీన ప్రభుత్వం, ఎండీకి సమర్పించిన మెమొరాండంలో పేర్కొన్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరింది. ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా కొత్త బస్సులను కొనుగోలు చేసి, అన్ని కేటగిరీలలో ఖాళీలను భర్తీ చేయాలని సంఘం డిమాండ్ చేసింది. రిటైర్ అయిన మరణించిన సిబ్బంది కుటుంబాలకు పెండింగ్ సెటిల్‌మెంట్లు వెంటనే చెల్లించాలని కోరింది. అదేవిధంగా ఏ పి పి టి డి ఉద్యోగులను ఈ హెచ్ ఎస్ పరిధి నుంచి మినహాయించి, గతంలో ఆర్టీసీ లో అమలులో ఉన్న వైద్య సదుపాయాలను పునరుద్ధరించాలని రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని కోరింది. ఈ కార్యక్రమంలో జిల్లా నేషనల్ మజదూర్ యూనియన్ నాయకులు జిల్లా కార్యదర్శి నాగిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఎస్ ఎన్ రావు, మచిలీపట్నం డిపో సెక్రటరీ ఎం కిరణ్ కుమార్ రాజశేఖర్, పళ్లెం ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## నాటకాలొద్దు...వెలంపల్లి

**నీ అవినీతిపై విచారణ కు రంగం సిద్ధమైంది**

**వెల్లంపల్లి అవినీతి ఆరోపణలబాంబు పేలనుంది**

**- ఎం.ఎస్. బేగ్ మాజీ మంత్రి వెల్లంపల్లి పై బెదిరింపులు..... ఎద్దేవా**



**విజయవాడ పశ్చిమ మే 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కేంద్రంలోని ఎన్డీఎ సర్కారుతో లోపాయికారంగా దోస్తి చేస్తూ... రాష్ట్రంలో మాత్రం పెట్రోల్, డీజిల్, ఇంధన ధరలు పెరిగాయని రోడ్డెక్కడం ఎవరిని మోసగించడానికని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఎం ఎస్ బేగ్ నిలదీశారు. వెలంపల్లి నాటకాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఎద్దేవా చేశారు. అర్థంపర్థంలేని అవాకులు, నిరసన కార్యక్రమాల నాటకాలతో ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. నిజంగా వైకాపాకు చిత్తశుద్ధి ఉన్నట్టయితే, ఆపార్టీ ఎంపిలు ఢిల్లీలో నిరసన చేపట్టొచ్చు కదా అని సవాల్ విసిరారు. కేసులు నుండి బయటపడేందుకు చాప కింద నీరులా భాజాపాతో దోస్తీ చేస్తూనే ఆంధ్రప్రదేశ్ లో మాత్రం ధరల పెరుగుదలను కూటమికి అంటగట్టడం విడ్డూరంగా ఉందన్నారు. సెస్సుల రూపంలో లక్షల కోట్లు వసూలు చేస్తున్న కేంద్రమే మరింత తగ్గించాలని 2021 నవంబరు 9న నాడు మంత్రి హటరీదాలో పేర్ని నాని చేసిన డిమాండ్ ను బేగ్ ఈ సందర్భముగా ఉదహరించారు. మరి ఇదే విషయం నేడు వర్తించదా అని బేగ్ వైకాపాను నిలదీశారు. విగ్రహాల చోరీ మొదలుకుని దేవాదాయ భూముల అన్యాక్రాంతం వరకూ అన్నింట్లో నాడు ఆరితేరిన వెలంపల్లిపై త్వరలో రాష్ట్ర ప్రభుత్వం విచారణ వేయడం ఖాయమన్నారు. ఆ దిశగా ఇప్పటికే ప్రభుత్వం వద్ద కొంత సమాచారం ఉందని బేగ్ ఈ సందర్భంగా బాంబు పేల్చారు. వెలంపల్లి ఊసరవెల్లి రాజకీయాలు ఎంతో కాలం చెల్లవన్నారు. 5 ఏళ్ల మంత్రి హటరీదాలో అటు దేవాదాయశాఖ ఇటు సొంత నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోని వెలంపల్లి కోట్లకు మాత్రం పడగలెత్తారన్నారు. తన ఉనికిని కాపాడుకునే క్రమంలో ఆర్నెలకొకసారి రోడ్డెక్కె వెలంపల్లి, ఇకనైనా హుందా రాజకీయాలు నడపాలని హితవు పలికారు.

## నారాయణ తీర్థుల తరంగాల గానామృతం..



**మచిలీపట్నం మే 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం ఈడేపల్లి నందు వేంచేసియున్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం నందు హనుమత్ జయంతి ఉత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం నారాయణ తీర్థుల తరంగాల గానామృత కార్యక్రమం ఘనంగా జరిగింది. ఘోరకవి సంపత్ కుమార్ (ఒంగోలు) ఈ తరంగాలను గానం చేయగా పాణ్యం దక్షిణామూర్తి (విజయవాడ)వయోలిన్ సహకారం అందించగా,పసుమర్తి హరినాథశాస్త్రి (కూచిపూడి )మృదంగ వాయించి మధుర గానం భక్తులకు అందించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో శ్రోతలు హాజరై నారాయణ తీర్థుల తరంగాలను ఆలకించారు.

## 27న దళిత ఐక్యవేదిక మహాగర్జనను విజయవంతం చేయాలి

### సూఫీ మత గురువు అల్తాఫ్ బాబా పిలుపు




**ఇబ్రహీంపట్నం, మే 18 (వార్తా ప్రభ ప్రతినిధి):** దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని నిర్వహిస్తున్న దళిత ఐక్య వేదిక మహాగర్జనను విజయవంతం చేయాలని సూఫీ మత గురువు అల్తాఫ్ బాబా పిలుపునిచ్చారు. హ్యూమానిటీ ఫర్ విక్టిమ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 27న విజయవాడలో జరగనున్న దళిత ఐక్య వేదిక మహాగర్జన పోస్టర్ ను కొండపల్లి షా బుఖారి ఆస్థానలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ హోదా కోసం దళితులు ఐక్యం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. విజయవాడ మెడికల్ కాలేజీ రోడ్డులోని సుజనా ది వెన్యూ కన్వెన్షన్ సెంటర్ లో జరిగే మహాగర్జనకు అన్ని క్రైస్తవ సంఘాలు, దళిత సంఘాలు తప్పక హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో చైర్మన్ డాక్టర్ తోట డేవిడ్ రాజు, బోర్డు మెంబర్ బుర్రి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## ఈశ్వరమ్మ అమ్మవారి కి "మకర తోరణం" బహుకరణ



**పెనుగంచిప్రోలు,మే 18( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు గ్రామంలో వేచి ఉన్న దాసరి కుల సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఈశ్వరమ్మ అమ్మవారి దేవాలయం లో అమ్మ వారి విగ్రహ ప్రతిష్ట చేసి 16 రోజులు పండుగ మహోత్సవం పురస్కరించుకొన సందర్భంగాసోమవారం కార్యక్రమంలో భాగంగా శ్రీ ఈశ్వరమ్మ అమ్మవారికి సుమారు 25 వేలు రూపాయలు ఖరీదు చేసే మకర తోరణం పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన విశ్వబ్రాహ్మణ కుల సంఘ సభ్యులు వెలిశాల ఏడుకొండలు భార్య లక్ష్మి వారి కుమారుడు వెలిశాల శివరామకృష్ణ వెలిశాల తిరుమలరావు కోడలు కుటుంబ సభ్యులు బహుకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ కులానికి సంబంధించి శ్రీశ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి మనవరాలు అయిన శ్రీ శ్రీ శ్రీ ఈశ్వరమ్మ తల్లి అమ్మవారి మేము అనగా వెలిశాల ఏడుకొండలు లక్ష్మీ కుటుంబ సభ్యులు సమేతంగా శ్రీ ఈశ్వరమ్మ తల్లి అమ్మవారి మకర తోరణం బహుకరణ చేసే భాగ్యం మాకు లభించినందుకు అమ్మవారికి రుణపడి ఉంటామని అన్నారు. అదేవిధంగా జగ్గయ్యపేట నియోజకవర్గం లోని ఎక్కడా లేని విధంగా ఈ యొక్క దాసరి కుల సంఘం ఆధ్వర్యంలో ఈశ్వరమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట చేయు గర్వించదగిన విషయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ గ్రామంలో దాసరి కుల సంఘం సభ్యులకు, సంఘ పెద్దలకు, ఈశ్వరమ్మ దేవాలయ కమిటీ సభ్యులకు, కుల అధ్యక్షులకు, నాయకులకు మా విశ్వబ్రాహ్మణ కుల సంఘం తరపున వారికి అభినందనలు తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కుల సంఘ నాయకులు మహిళలు పాల్గొన్నవారు.

## ప్రభుత్వ పాఠశాలకు చేరిన పాఠ్యపుస్తకాలు



**సంగం మే 18 (వార్తాప్రభ ప్రతినిధి)** సంగం జెడ్పీ హై స్కూల్ కి పాఠ్యపుస్తకాలు చేరాయి.జూన్ 12 నుండి పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అధికారులు ముందస్తుగా పాఠ్యపుస్తకాలను పాఠశాలకు తరలించారు. అందులో భాగంగా సంగం మండలంలోనీ అన్నీ పాఠశాలలకు సంబంధించి మొదటి విడత 14906 పాఠ్యపుస్తకాలు పాఠశాలకు చేరాయని ఎంఈఓ మల్లయ్య తెలిపారు.రెండో విడత త్వరలో వస్తాయని అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుక్స్ పంపిణీ చేస్తామని తెలిపారు.

# మెరుగైన వైద్యం కోసం బాధితులకు రూ11 లక్షల 48 వేల విలువైన ఎల్ ఓ సి పత్రాలు అందజేత




**విజయవాడ పశ్చిమ మే 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన (లేటర్ ఆఫ్ క్రెడిట్) ఎల్ ఓ సీ లను కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ వాణిజ్య విభాగం కన్వీనర్ పచ్చిపులుసు వెంకట శివప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ వైస్ ప్రెసిడెంట్ నున్న కృష్ణ,42 వ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు బెన్నా భక్తుల సోమేశ్వరరావు , జనసేన పార్టీ 39 వ డివిజన్ అధ్యక్షుడు ఏలూరు సాయి శరత్, బీజేపీ కొత్తపేట మండల అధ్యక్షులు బైపిళ్ళ చందు ఎన్డీఏ కార్యాలయంలో అందజేశారు.39 వ డివిజన్ కు చెందిన గోర్తి శ్రీనివాస్ (62) కిడ్నీ స్టోన్స్ సమస్యతో బాధపడుతూ వైద్యం సాయం కోసం దరఖాస్తు చేయగా మంజూరైన రూ 1 లక్ష 91 వేల ఎల్ ఓ సీ ను అందజేశారు. 42 వ డివిజన్, హెచ్ బీ కాలనీ కు చెందిన ఉత్తరవల్లి కోటేశ్వరరావు ( 47 ) రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.శస్త్ర చికిత్స కొరకు వైద్యం సాయం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 4 లక్షల 37 వేల ఎల్ ఓ సీ ను అందజేశారు.. అదేవిధంగా హెర్నియా తో బాధపడుతున్న 52 వ డివిజన్ కు చెందిన పిళ్ళ మధుసూదన్ (49) కు రూ 2 లక్షల 60 వేల ఎల్ ఓ సీ ను, 38 వ డివిజన్ కుమ్మరి పాలెం కు చెందిన షేక్ మాలిన్ ప్రాంక్రియాస్ తో బాధపడుతూ వైద్యం సాయం కోసం దరఖాస్తు చేసుకోగా రూ 2 లక్షల 60 వేల ఎల్ ఓ సీ పత్రాలను అందజేశారు... త్వరితగతిన స్పందించి (లెటర్ ఆఫ్ క్రెడిట్) ఎల్ ఓ సి పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరికి బాధితుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు..

# పలు కాల్వలకు సాగునీరు విడుదల



నీటిని విడుదల చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

**సంగం మే 18(వార్తాప్రభ ప్రతినిధి)** సంగం మండలంలో ఇరిగేషన్ ఏఈ వినయ్ కుమార్ టీడీపీ మండల అధ్యక్షులు బాణా శ్రీనివాసులు రెడ్డి సాగునీటి విడుదల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.దువ్వూరు కెనాల్ డీబీ ఛానల్తో పాటు పలు కాల్వలకు సాగునీటిని విడుదల చేశారు.ముందుగా గంగమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం నీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షులు బాణా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని నీటి విడుదల కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.గత తుపానుల కారణంగా దెబ్బతిన్న కాల్వలు తూములు స్లూయిస్‌లు షట్టర్ల మరమ్మత్తుల కోసం సుమారు రూ.6 కోట్ల నిధులు కేటాయించామని పేర్కొన్నారు. గత 15 రోజులుగా జేసీబీల సహాయంతో యుద్ధ ప్రాతిపదికన పనులు కొనసాగుతున్నాయని వివరించారు.ప్రతి రైతుకు సాగునీరు అందేలా ముఖ్యంగా చివరి ఆయకట్టు ప్రాంతాల వరకు నీరు చేరే విధంగా ఏఈ పర్యవేక్షణలో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వర్షాకాలంలో నీరు నిల్వ లేకుండా ఉండేందుకు డ్రైనేజీల పూడికతీత పనులు కూడా పూర్తి చేసినట్లు చెప్పారు.ఎండల తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో రైతులు నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగిస్తూ పంటలు సాగు చేసుకోవాలని బాణా శ్రీనివాసులురెడ్డి విజ్ఞప్తి చేశారు. సాగునీటి విడుదలకు సహకరించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి నీటిపారుదల శాఖ అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పడమటిపాలెం సాగునీటి సంఘం ఉపాధ్యక్షులు సందీప్ స్థానిక నాయకులు నీటిపారుదల శాఖ అధికారులు రైతులు పాల్గొన్నారు.

# గరికపాడు కె.వి.కె లో డాక్టర్ కె.ఎల్. రావు వర్ధంతి

**జగ్గయ్యపేట మే 18 (వార్తప్రభ)** ప్రఖ్యాత ఇంజనీర్ భారతదేశ జల నిర్వహణ పితామహుడు డాక్టర్ కె.ఎల్. రావు వర్ధంతిని గరికపాడులోని వారి పేరుగల కృషి విజ్ఞాన కేంద్రం (కె.వి.కె) లో నిర్వహించారు.డాక్టర్ ఎం. రవి కిషోర్ పర్యవేక్షణ (గైడెన్స్) లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్. ప్రభావతి మాట్లాడుతూ నాగార్జున సాగర్, భాక్రా నంగల్ వంటి భారీ డ్యామ్‌ల నిర్మాణం, నదుల అనుసంధాన ప్రతిపాదన మరియు కేంద్ర మంత్రిగా దేశ జల, విద్యుత్ విధానాలకు ఆయన చేసిన విశేష సేవలను గుర్తుచేశారు.దేశానికి ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం 1963 లో ప్రతిష్టాత్మక పద్మభూషణ్ పురస్కారంతో సత్కరించిందని, ఆంధ్ర, రూర్కీ, జెఎన్టియు విశ్వవిద్యాలయాల నుండి గౌరవ డాక్టరేట్లు అందుకున్నారని తెలిపారు. వ్యవసాయ రంగానికి ఆయన చేసిన కృషికి కృతజ్ఞతగానే మన సంస్థకు ఆయన పేరు పెట్టడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కె.వి.కె సిబ్బంది పాల్గొని నివాళులర్పించారు.



# చిత్తలూరులో నూతన ఆలయ నిర్మాణానికి శ్రీకారం

### అధికారుల సమక్షంలో భద్రంగా విగ్రహాల తరలింపు



**చేజర్ల మే 18 (వార్తాప్రభ)** స్థానిక గ్రామస్తుల చిరకాల వాంఛ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి సహకారంతో శ్రీ చెన్నకేశవ స్వామి నూతన ఆలయ నిర్మాణ పనులకు అడుగులు పడ్డాయి.శిథిలావస్థకు చేరిన పాత ఆలయం స్థానంలో 2 కోట్ల నిధులతో అత్యాధునిక రీతిలో నూతన భవనాన్ని నిర్మించేందుకు దేవాదాయ శాఖ సంకల్పించింది.ఈ నేపథ్యంలో సోమవారం ఆలయంలోని విగ్రహాలను శాస్త్రోక్తంగా తొలగించి భద్రపరిచే కార్యక్రమం తాసిల్దార్ ఆర్. మస్తానయ్య దేవాదాయ శాఖ ఈవో ప్రసాద్ రెడ్డి పోలీసులు మరియు గ్రామస్తుల సమక్షంలో నిర్వహించారు.?ప్రభుత్వ యంత్రాంగం పర్యవేక్షణ?ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మరియు నిబంధనల ప్రకారం ఈ ప్రక్రియను పూర్తి చేయడానికి వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.ఆలయ సంప్రదాయాలకు భంగం కలగకుండా ఆగమ శాస్త్రం ప్రకారం విగ్రహాల తరలింపును పర్యవేక్షించారు.?తాసిల్దార్ ఆధ్వర్యంలో భూమి కొలతలు మరియు ప్రభుత్వ అనుమతులకు సంబంధించిన ప్రక్రియను పరిశీలించారు.పోలీసు బందోబస్తు: శాంతి భద్రతల దృష్ట్యా పోలీసులు భారీ కేటాయింపులు చేపట్టారు.విగ్రహాల భద్రత: మూల విరాట్టుతో పాటు ఇతర దేవతా మూర్తులను అత్యంత జాగ్రత్తగా తీసి, నూతన ఆలయ నిర్మాణం పూర్తయ్యే వరకు సురక్షితమైన ప్రదేశంలో (బాలాలయం) భద్రపరిచారు. గ్రామ పెద్దలు భక్తులు మరియు యువత పెద్ద ఎత్తున తరలివచ్చి అధికారులకు సహకరించారు. "గోవింద నామ" స్మరణలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.నిర్మాణ ప్రణాళిక: త్వరలోనే పునాది రాయి వేసి దాతల సహకారంతో మరియు దేవాదాయ శాఖ మార్గదర్శకాలతో భవ్యమైన ఆలయాన్ని నిర్మిస్తామని గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు.
**గమనిక:** "పురాతన ఆలయ వైభవాన్ని పునరుద్ధరించడమే మా లక్ష్యం.ఈ ప్రక్రియలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రుల శ్రీ ఆనం రమణారెడ్డి కి కార్యక్రమానికి విచ్చేసిన తహశీల్దారు ఆర్ మస్తానయ్య కి పోలీసులకు మరియు దేవాదాయ అధికారులకు కృతజ్ఞతలు" అని గ్రామస్తులు పేర్కొన్నారు.

## శ్రీ వేంకటేశ్వరుని దర్శనానికి పోటెత్తిన భక్తులు...





**గుడ్లవల్లేరు: మే 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మండుటెండలో సైతం మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు వేలాది మంది భక్తులు పోటెత్తారు. భక్తులు తమ తమ మొక్కుబడులను భక్తి ప్రపత్తులతో తీర్చుకున్నారు. దూరప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు భారీ అన్నసమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో జరిగిందని నిర్వాహకులు తెలిపారు. వేలాది మంది భక్తులు అన్న ప్రసాదాల్ని స్వీకరించారన్నారు. తొలుత స్వామివారికి విశేషాభిషేకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు.

## విధుల్లో కార్యదర్శులు విధిగా హాజరు కావాల్సిందే....



**గుడ్లవల్లేరు: మే 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విధుల్లో గ్రామ కార్యదర్శులు విధిగా హాజరు కావాలని ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ సూచించారు. మండలంలోని కౌతవరంలో ఎంపీడీఓ ఇమ్రాన్, డోకిపర్రులో డెప్యూటీ ఎంపీడీఓ జి.ఎస్.ఎస్. అంజనాదేవి సోమవారం పర్యటించి వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆ సమయంలో ఆయా గ్రామాల కార్యదర్శులు బలగం వెంకటరమణ, డి.ఫణిదీప్ గైర్హాజరు కావటంతో ఇమ్రాన్, అంజనాదేవి ఆగ్రహించారు. కౌతవరం, డోకిపర్రు గ్రామాలలో జరుగుతున్న ఎస్.డబ్ల్యూ.పి.సి షెడ్లు, పారిశుధ్య పనులను పరిశీలించారు. అధికారుల గ్రామ సందర్శన సమయంలో సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులు వెంకట రమణ, ఫణిదీప్ విధుల్లో హాజరు కాలేదు. ఇకపై ఏ కార్యదర్శి అయినా ఏ గ్రామంలోనైనా తమ ఉన్నతాధికారులు గ్రామాలను సందర్శించినపుడు తప్పకుండా హాజరు కావాలని ఇమ్రాన్, అంజనాదేవి హెచ్చరించారు. గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి, పారిశుధ్య కార్యక్రమాల పర్యవేక్షణలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు బాధ్యతాయుతంగా వ్యవహరించి, విధిగా హాజరై పనులను సమర్థవంతంగా పర్యవేక్షించవలసిన అవసరం ఉందని అధికారులు ఆదేశించారు. అలాగే గ్రామాలలో జరుగుతున్న పారిశుధ్య పనులను వేగవంతంగా పూర్తి చేసి గ్రామ పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం జాతీయ ఉపాధి హామి పనులను పరిశీలించారు.

# 20న మెడికల్ షాపులు బంద్

### అత్యవసర మందులకి కాల్ చేయండి ఫోన్ నెంబర్ +91 98667 50184





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్, ప్రజారోగ్య పరిరక్షణ మరియు కెమిస్ట్స్ భవిష్యత్తు కోసం , బుధవారం రోజున మెడికల్ షాపులు దేశవ్యాప్తంగా ఒకరోజు బంద్ పిలుపు మేరకు సుజాతనగర్ యూనిట్ కెమిస్ట్ అండ్ డ్రగ్స్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉడుముల తిరుపతిరెడ్డి సుజాతనగర్ మండల అధ్యక్షులు చొప్పకట్ల భాస్కర్ శర్మ అధ్యక్షతన తాసిల్దార్ కృష్ణ ప్రసాద్, ఎస్సై రమాదేవికి ముందస్తు సమాచార పత్రాన్ని ఇచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రజారోగ్య పరిరక్షణ మరియు కెమిస్ట్స్ భవిష్యత్తు కోసం , బుధవారం రోజున మెడికల్ షాపులు దేశవ్యాప్తంగా ఒకరోజు బంద్ పిలుపును ఇచ్చారని అన్నారుదేశవ్యాప్తంగా 12.40 లక్షలకు పైగా మెడికల్ వ్యాపారులు, డిస్ట్రిబ్యూటర్లు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ ఒ డ్రగ్గిస్ట్స్ (ఏఐఓసీడ్ ) కు అనుబంధ సంస్థ అయిన తెలంగాణ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ (టీటీసీడిఏ ) ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఒక రోజు దేశవ్యాప్తంగా బంద్ నిర్వహించనున్నట్లు ప్రకటించింది అని అన్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి ఇచ్చిన వినతిపత్రంలో, ఫార్మసీ రంగాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్న కీలక సమస్యలపై పునరావృత్తంగా విజ్ఞప్తులు చేసినప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు ఎటువంటి స్పష్టమైన చర్యలు తీసుకోలేదని దీంతో దేశవ్యాప్తంగా కెమిస్టుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్నట్లు తెలిపింది అని అన్నారు"ఇది కేవలం వ్యాపార సమస్య మాత్రమే కాదు, రోగుల భద్రతకు సంబంధించిన విషయం కూడా, ప్రభుత్వం మే 20 నాటికి ఈ డిమాండ్లపై స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోతే, ప్రజారోగ్య పరిరక్షణ దృష్టి మేము నిరవధిక ఆందోళనకు దిగాల్సి వస్తుంది" అని వారు పత్రికా ప్రకటనలో తెలిపారు. మండలంలోని ప్రజలు అత్యవసర మందులు తీసుకోవచ్చు అని అన్నారు ఫోన్ నెంబర్ +91 98667 50184

## మీర్జాల్‌గూడ లో రూ.42 లక్షల సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



**మల్కాజిగిరి మే 18 :(వార్తా ప్రభ ప్రతినిధి):**మేడ్చల్ జిల్లా మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని 181 మీర్జాల్‌గూడ డివిజన్ వాణి నగర్‌లో రూ.42 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ కాలనీల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ రోడ్లు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బి బ్లాక్ ప్రెసిడెంట్ వెంకటేష్ యాదవ్, మల్కాజ్గిరి వర్కింగ్ ప్రెసిడెంట్ బి.కే. శ్రీనివాస్, మీర్జాల్‌గూడ డివిజన్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాలనీవాసులు పాల్గొన్నారు.అనంతరం మల్కాజ్గిరి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కాలనీవాసులు డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డీసీ జాకియా సుల్తానాకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ యాదవ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## జవహర్ నగర్ లో కార్మికుల ధర్నాకు సిపిఐ సంఘీభావం



**జవహర్ నగర్,మే18:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ లో లేబర్ అడ్డ మీద కార్మికుల ధర్నాకు సిపిఐ పార్టీ మద్దతు తెలపడం జరిగింది. దేశవ్యాప్త పెట్రోల్ డీజిల్ పెరగడం వల్ల నిత్యవసర వస్తువులు మరియు భవన నిర్మాణానికి సంబంధించిన వస్తువుల మీద విపరీతమైన రేట్లు పెంచడం జరిగింది. దానికి అనుగుణంగా లేబర్ కు కూడావేతనాలు పెంచి కార్మికులకు అండగా నిలవాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తా ఉంది. అదేవిధంగా లేబర్ కు లేబర్ కార్డులు హెల్త్ ఇన్సూరెన్సులు కోసము సిపిఐ పార్టీ ఏఐటిసి కార్మిక లోకం పనిచేస్తుందని వారు తెలిపారు. అదేవిధంగా జవహర్ నగర్ లో నిర్వహిస్తున్న ఈ ధర్నా సిపిఐ పార్టీ ఏఐటిసి సంఘీభావంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నిమ్మల నరసింహులు, కాప్రామండల సిపిఐ కార్యదర్శి దర్శనం యాదగిరి, మండల అధ్యక్షులు అంబాల ఎల్లయ్య, నరసింహ, యూనియన్ నాయకులు మల్లేష్, కొయ్యడ వెంకటేష్,భూడిద వెంకటేష్, చిన్నపురం యాదయ్య, మరియు కార్మిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జెసిఐ గుడివాడ 41వ చార్టర్ నైట్ వేడుకలు



**గుడివాడ,మే 18 (వార్తాప్రభ) :** జెసిఐ గుడివాడ ఆధ్వర్యంలో 41వ చార్టర్ నైట్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెసిఐ గుడివాడ అధ్యక్షుడు జెసి సలీమ్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా జెసిఐ సేన్ కె. ప్రమోద్ కుమార్ హాజరయ్యారు. ముఖ్య వక్తగా జగ్గారాజు పాల్గొని సభ్యులకు ప్రేరణాత్మక సందేశాన్ని అందించారు. అతిథులుగా శంకరయ్య మరియు రవీంద్ర, ప్రత్యేక ఆహ్వానితులుగా అరవింద్ మరియు లక్ష్మి హాజరయ్యారు. కార్యవర్గ సభ్యులు మరియు మాజీ అధ్యక్షులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పదో తరగతిలో పట్టణ ప్రథమ స్థానం సాధించిన విద్యార్థి ను జెసిఐ గుడివాడ ఘనంగా సత్కరించింది. అలాగే ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో రాష్ట్ర ప్రథమ స్థానం సాధించిన విద్యార్థి ను ప్రత్యేకంగా అభినందించి సన్మానించింది. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్‌గా విశేష ప్రతిభ కనబరిచిన జెసి కార్తీక్ ను కూడా ఈ సందర్భంగా సత్కరించారు. అదేవిధంగా, ప్రజాసంబంధాలు మరియు మార్కెటింగ్ రంగాల్లో వినూత్నతకు ప్రాధాన్యం ఇస్తూ జెసిఐ గుడివాడ మూడు ప్రత్యేకమైన కొత్త ప్రాజెక్టులను ప్రారంభించింది. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగి, సభ్యులందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

## రోడ్డు ప్రమాదంలో మృతుని.. కుటుంబానికి మానవతా ఆర్థిక సాయం



**కలిదిండి,మే 18 (వార్తాప్రభ) :** పడమటపాలెం గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన పత్రికా విలేకరి సుధా బత్తుల పాండు కుటుంబాన్ని కలిదిండి మానవతా శాఖ వారు పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. వివరాల్లోకి వెళ్తే.. కలిదిండి మండలం పడమటపాలెం గ్రామంలో నిన్న జరిగిన ఒక ఘోర రోడ్డు ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన స్థానిక పత్రికా విలేకరి దుర్మరణం పాలయ్యారు. ఈ విషయం తెలుసుకున్న కలిదిండి మానవతా శాఖ వారు ఈరోజు మృతుని నివాసానికి చేరుకుని, ఆయన భౌతికకాయానికి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చారు. ఈ సందర్భంగా వారి తక్షణ అవసరాలు మరియు అంత్యక్రియల (మట్టి ఖర్చులు) నిమిత్తం రూ. 5,000/- (ఐదు వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కలిదిండి మానవతా శాఖ చైర్మన్ పేటిటి వివేకానంద గురుస్వామి, కో చైర్మన్ చిట్టూరి బాలకృష్ణ, కోశాధికారి ప్రత్తి శ్రీనివాసరావు, కన్వీనర్ గోదావరి సత్యనారాయణ మరియు ఇతర ముఖ్య నాయకులు, స్థానికులు పాల్గొని మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి తమ సానుభూతిని తెలియజేశారు.

## ప్రీ-పెయిడ్ బిల్లింగ్ అమలను నిలుపుదల చేయాలి



**గుడివాడ,మే 18 (వార్తాప్రభ) :** విద్యుత్ వినియోగదారులపై విద్యుత్ శాఖ అధికారులు ప్రీ-పెయిడ్ బిల్లింగ్ విధానాన్ని అమలు చేయుటకు సన్నాహాలు చేయడం ఆపాలని, మానుకోవాలని గుడివాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డాది రాజేష్ ఒక ప్రకటనలో కోరారు. తెలుగుదేశం ప్రభుత్వం విద్యుత్ వినియోగదారుల నుంచి కరెంటు వాడకానికి ముందుగానే డబ్బులు చెల్లించేందుకు, సెల్ ఫోన్ వాడకంలో లాగా విద్యుత్ కూడా ప్రీ పెయిడ్ విధానాన్ని తీసుకురావాలనుకోవడం దారుణంగా ఉందని అన్నారు. స్మార్ట్ మీటర్లు బలవంతంగా పెట్టి వాటి ద్వారా పై ప్రీపెయిడ్ బిల్లింగ్ తీసుకురావడం వినియోగదారులను దోచుకొనే పని అని, రాష్ట్రంలో ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, ఇలాంటి టైములో విద్యుత్ ప్రీపెయిడ్ బిల్లింగ్ తీసుకురావడం ములిగే నక్కపై తాటికాయ పడినట్టు ఉంటుందని అన్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు ఈ నిర్ణయాన్ని మానుకోవాలని వడ్డాది రాజేష్ కోరారు.

## పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి... కాగిత



**కృత్తివెన్ను,మే 18 (వార్తాప్రభ) :** పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిస్తూ పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ సోమవారం బంటుమిల్లి మండలంలో వినూత్నంగా సైకిల్‌పై పర్యటించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వాహనాలను పక్కన పెట్టి, పెట్రోల్ వినియోగాన్ని తగ్గిస్తూ కాలుష్య రహిత సమాజ నిర్మాణానికి తోడ్పడాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. వారంలో ఒకరోజు ప్రజాప్రతినిధులు సైకిల్ వినియోగించాలని సీఎం సూచించగా, దానిని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ఆచరణలో పెట్టారు. కార్యకర్తలు, అనుచరులతో కలిసి నాగేశ్వరరావుపేట నుంచి ఎండపల్లి అక్కడి నుంచి చిన్నపాండ్రాక అనంతరం పాండ్రాక నుంచి నారాయణపురం వరకు సుమారు 50 కిలోమీటర్లు సైకిల్‌పై ప్రయాణిస్తూ వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ ఇంధన పొదుపుపై దృష్టి పెట్టాలని ప్రజలకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నాయకులు ఆదర్శంగా నిలిస్తేనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని అన్నారు. సామాన్య ప్రజలు కూడా సాధ్యమైనంత వరకు సమీప ప్రయాణాలకు సైకిల్ లేదా నడకను అలవాటు చేసుకోవాలని సూచించారు.

# పెట్రోల్ డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలి వైఎస్ఆర్ సీపీ నాయకులు

● గుడివాడ ఆర్డీవో కార్యాలయం ముందు నిరసన.. ఆర్డిఓ కు వినతి పత్రం




**గుడివాడ,మే 18 (వార్తాప్రభ) :** దేశంలోని మిగిలిన అన్ని రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ ధరలను విపరీతంగా పెంచి సామాన్యుడి నడుము విరిచారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ గుడివాడలో వైస్సార్సీపీ శ్రేణులు భారీ నిరసన చేపట్టారు. పెంచిన ఇంధన ధరలను వెంటనే తగ్గించాలంటూ వైస్సార్సీపీ నియోజకవర్గ నాయకులు స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైస్సార్సీపీ నాయకులు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలోనే పన్నుల భారం మోపి ఇంధన ధరలను పెంచడం దుర్మార్గమన్నారు. పెరిగిన ఇంధన ధరల వల్ల రాష్ట్ర ప్రజలపై ఏకంగా 3,391 కోట్ల రూపాయల అదనపు భారం పడబోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఆంధ్రప్రదేశ్ లోనే పెట్రోల్, డీజిల్ ధరలు గరిష్టంగా ఉన్నాయని, దీనికి కూటమి ప్రభుత్వం విపరీతంగా పెంచిన వ్యాట్ పన్నులే కారణం అన్నారు. తక్షణమే స్పందించి పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించి ప్రజలకు ఉపశమనం కలిగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, మట్ట జాన్ విక్టర్, పేయ్యల ఆదాము, పొట్లూరు కృష్ణారావు, లోయ రాజేష్, తోట నాగరాజు, రేమల్లి నీలాకాంత్, కొంకితల ఆంజనేయ ప్రసాద్, అడబాల అప్పారావు, కలపాల కిరణ్, జోషీ, చుండూరు శేఖర్, పిన్నమనేని రాఘవేంద్రరావు, దేశిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, గంట శీను, ఆడప హర్ష, వన్నెం రెడ్డి దినేష్, తాజుద్దీన్, క్రేన్ బాబి, గుళ్ళపూడి చందు, కండవల్లి రవి, వెంకటరమణ, గుదే రవి, తోట సాయి, చింతాడి నాగూర్, నాగబాబు, షేక్ సయ్యద్, సమోసా నాని, ఆట్లూరి కిషోర్, ఖాదర్ బేగ్, జీఎస్టీ భాష, కరీముల్లా, ఖజా, ఉస్మాన్, రషీద్, ఖాజా బేగ్, అబ్బు, అఫ్జల్, రజాక్ అస్లాం, ఇస్మాయిల్, బాజీ షమ్ము, సైదా, పాగోలు రాఘవ, కరీముల్లా బేక్, మస్తాన్, ఇబ్రహీం, మాదాసు వెంకట లక్ష్మి, హారిక, సురేఖ, కళ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# ఆటోనగర్‌లో బీజేపీలోకి భారీగా చేరికలు..

● ప్రముఖ ట్రాన్స్‌పోర్టర్ లింగం చిట్టిబాబుకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షుడు తాతినేని శ్రీరామ్, ఆక్వా కార్పొరేషన్ డైరెక్టర్ రాజబాబు..



**గుడివాడ,మే 18 (వార్తాప్రభ) :** ప్రముఖ ట్రాన్స్‌పోర్టర్ లింగం చిట్టిబాబు సోమవారం భారతీయ జనతా పార్టీలో చేరారు. ఆటోనగర్‌లోని తన కార్యాలయం వద్ద నిర్వహించిన సమావేశంలో చిట్టిబాబుతో పాటు వివిధ పార్టీలకు చెందిన 150 మంది అనుచరులు, మిత్రులకు కృష్ణాజిల్లా బీజేపీ అధ్యక్షుడు తాతినేని శ్రీరామ్, ఏపీ ఆక్వా కార్పొరేషన్ డైరెక్టర్ గుత్తికొండ శ్రీ రాజబాబు పార్టీ కండువాలు కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తాతినేని శ్రీరామ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తోందని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. చిట్టిబాబు లాంటి ప్రముఖుల చేరికతో జిల్లాలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గుత్తికొండ శ్రీ రాజబాబు మాట్లాడుతూ డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే రాష్ట్రానికి మేలు జరుగుతుందని, కేంద్రం సహకారంతో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని అన్నారు. చిట్టిబాబు రాకతో పార్టీకి నూతన ఉత్సాహం వచ్చిందని తెలిపారు. అనంతరం లింగం చిట్టిబాబు మాట్లాడుతూ నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో జరుగుతున్న అభివృద్ధి, రాష్ట్రంలో కూటమి పాలన చేస్తున్న మంచి పనుల్లో భాగస్వామ్యం అయ్యేందుకు బీజేపీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు రామినేని వెంకటకృష్ణ, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు అంగడాల సతీష్, సూరే లక్ష్మీనారాయణ (గాంధీ), జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బోనం గోపిక, గుడివాడ రెండవ పట్టణ బిజెపి అధ్యక్షుడు ఆర్కే, బిజెపి నాయకులు శలంకాయల లీలాకుమారి, మేకా మురళి, కొత్తా కిరణ్, శ్రీనివాసరావు, బద్రి, పెద్ద సంఖ్యలో చిట్టిబాబు సన్నిహితులు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# వర్సటైల్ సర్వీసెస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో టెన్త్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



**గుంటూరు,మే 18 (వార్తాప్రభ) :** వర్సటైల్ సర్వీసెస్ ట్రస్ట్ మరియు శ్రీకృష్ణ అకాడమీ వారి ఆధ్వర్యంలో పదవ తరగతి నగదు, ప్రతిభా పురస్కారాలు మరియు జ్ఞాపికల బహుకరణ కార్యక్రమం జరిగింది. స్థానిక బ్రాడీ పేట, తాలూకా కాంపౌండ్ లో గల రాష్ట్ర ప్రభుత్వ ఫన్షనర్స్ హాల్ నందు 2026 సంవత్సరం కి గాను గుంటూరు పట్టణము నందు 10 వ తరగతి లో 500 మార్కులు పైన సాధించిన ఆర్థికంగా వెనుకబడిన కుటుంబ విద్యార్థిని, విద్యార్థులకు నగదు పురస్కారం తో పాటు, మెమొంటో మరియు సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో వేమూరు నియోజకవర్గ శాసనసభ్యులు నక్క ఆనందబాబు పాల్గొని విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైన సందేశం అందజేశారు. చిన్నతనం నుండి చదువులో రాణిస్తూ మంచి ఉన్నత స్థానానికి ఎదగాలని తెలిపారు. విద్యార్థులలో బద్ధకం వదులుకొని చదువు నందు శ్రద్ధ పెట్టి మంచి భవిష్యత్తు పొందాలన్నారు. ఓ.బి.సి రాష్ట్ర అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన ప్రతిభను కొనసాగిస్తూ భవిష్యత్తులో మంచి ఉద్యోగం సంపాదించి తల్లిదండ్రులను వృద్ధాప్యంలో బాగా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క విద్యార్థి మీద ఉన్నదని తెలిపారు. ట్రస్ట్ చైర్మన్ పాశం శ్రీకృష్ణదేవరాయ యాదవ్ మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా నిరుపేదలు నివసించేటటువంటి ప్రాంతాలలో దుప్పట్లు పంపిణీ, ఆహార పొట్లాలు, దుస్తులు అందజేయడం, పేద విద్యార్థులకు పుస్తకాలు ఇవ్వడం తో పాటుగా బాగా చదివే విద్యార్థులకు తగిన పారితోషకాలు ఇవ్వడం వంటి కార్యక్రమాలు తో పాటు మెడికల్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఎక్సైజ్ డిపార్ట్మెంట్ కమిషనర్ కొప్పెర్ల శ్రీనివాసులు, డాక్టర్ బి రాజేశ్వరరావు అసిస్టెంట్ కమిషనర్ జిఎస్టి, బిసి మహాజన సభ రాష్ట్ర అధ్యక్షులు ఉగ్గం సాంబశివరావు యాదవ్, ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుర్రా శ్రీనివాస్ యాదవ్, కోనంకి మురళీకృష్ణ యాదవ్, అలా లక్ష్మీ ప్రసన్న, దాసరి శ్రీనివాస్ రావు మరియు శ్రీకృష్ణ అకాడమీ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# డీజిల్, పెట్రోల్ ధరల పెంపుపై వైసీపీ నిరసన






**కాకినాడ, మే 18 (వార్తాప్రభ) :** ఇంధన ధరలు పెంపుపై ప్రజలు, పార్టీ కార్యకర్తలతో కలిసి వైఎస్సార్ సీపీ శ్రేణులు నిరసన తెలిపారు. జిల్లా పరిషత్ సెంటర్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం పెట్రోల్, డీజిల్ రేట్లు తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఆర్డీవో మల్లిబాబుకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి నాయకులు సాధ్యంకాని హామీలను ఇచ్చి, అబద్ధపు ప్రచారాలతో ప్రజలను వంచించి అధికారంలోకి వచ్చారని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్ ధరలు ఎక్కువగా ఉన్నాయని, తాము అధికారంలోకి రాగానే చంద్రబాబుతో మాట్లాడి ధరలు తగ్గిస్తామని, నిత్యావసరాలను అందుబాటులోకి తెస్తామని ప్రగల్భాలు పలికారని చెప్పారు. కానీ నేడు రాష్ట్రంలో లీటర్ పెట్రోల్ ధర 112 నుండి 113 పైగా పలుకుతోందని చెప్పారు. దేశంలోనే అత్యధిక ధరలు ఇక్కడ ఉండటం ఎవరి అసమర్థతో కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాలి అని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను గాలికి వదిలేసిందని, ఈ మోసాన్ని, వెన్నుపోటును ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. తక్షణమే పెంచిన ధరలను తగ్గించి, సామాన్యుడి జీవన విధానాన్ని మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. ప్రజలను తక్కువ అంచనా వేస్తే చూస్తూ ఊరుకోరని హెచ్చరిస్తూ ప్రజలు చాలా చైతన్యవంతులనివ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ రాష్ట్ర మహిళా విభాగం సెక్రటరీ రాగిరెడ్డి చంద్రకళా దీప్తి కుమార్, కాకినాడ జిల్లా అధికార ప్రతినిధి సుంకర విద్యా సాగర్, కౌడా మాజీ చైర్మన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, మాజీ కార్పొరేటర్లు, రాగిరెడ్డి బన్నీ, కంపర బాబి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఆందోళన బాటలో సహకారం ఉద్యోగులు నష్టం చేస్తున్న జీవో కాపీల దగ్ధం



**పెడన,మే 18 (వార్తాప్రభ) :** ఏపీ వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగులు మరోసారి ఆందోళన బాట పట్టారు. యూనియన్ల ఐక్యవేదిక జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు సోమవారం నాడు పెడన మండలం నందమూరు ప్రాథమిక వ్యవసాయ సహకార విశాల పరపతి సంఘం నందు ఏపీ పిఏసిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యూనియన్ కృష్ణా జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ యార్లగడ్డ వీర వెంకట రామ్మోహన్ రావు సహకార సంఘ సిబ్బంది జీవో నెంబర్ 322 జీవో నెంబర్ 112 ను దగ్ధం చేసినారు. ఈ సందర్భంగా రామ్మోహనరావు మాట్లాడుతూ ఈ జీవోలను రద్దుచేసి సహకార శాఖ మంత్రి కింజరపు అచ్చం నాయుడు ఇచ్చిన సూచన ఎటువంటి ఆంక్షలు లేకుండా అమలు చేయాలన్నారు. 20% హైక్ ను గ్రాస్ తో కలిపి ఇవ్వాలన్నారు. రెండు లక్షల నుంచి నాలుగు లక్షలు గ్రాట్యుటి ఇవ్వడంతోపాటు రాష్ట్రంలో ఉన్న సహకార సంఘం ఉద్యోగస్తులు అందరికీ ఐదు లక్షల వరకు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని డిమాండ్ చేసారు. ఈ జీవోను వెంటనే ఉద్యోగస్తులకు అందేటట్టుగా చేయమని సూచన ఇచ్చి ఉన్నారు అలానే హై లెవెల్ కమిటీలో మూడు నెల లోపు సహకార సంఘంలో పనిచేయుచున్న టెంపరరీ ఉద్యోగస్తులందరినీ పర్మనెంట్ చేయుటకు తగుసూచనలు ఇవ్వమని మంత్రి వర్యులు చెప్పినారు అలానే వయోపరిమితి 60 నుంచి 62 కు పెంచే అంశంపై సానుకూల నిర్ణయం తీసుకోవాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో పెనుమల్లి పిఏసిఎస్ సిఈఓ వెంకటేశ్వరావు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్ఎల్ఎ కాగిత ను కలిసిన చేవెంద్ర రైతులు



**పెడన,మే 18 (వార్తాప్రభ) :** పెడన మండలం చేవెంద్ర గ్రామ పరిధిలోని భూషణం కోడు వ్యవసాయ కాలువ పూడికతీత తవ్వకం మరమ్మత్తు పనుల విషయమై సోమవారం ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ ని గ్రామ రైతులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందిస్తూ సంబంధిత పనుల బిల్లు ఇప్పటికే ఆమోదం పొంది ఎమ్మెల్యే నిధుల్లో ఉంచినట్లు తెలియజేసి వీలైనంత త్వరగా పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామ రైతులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## రెమల్లె గ్రామ టీడీపీ పార్టీ అధ్యక్షులు కొల్లూరి చంద్రకాంత్ జన్మదిన వేడుకలు



**హనుమాన్ జంక్షన్,మే 18 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం, రెమల్లె గ్రామ టీడీపీ పార్టీ అధ్యక్షులు కొల్లూరి చంద్రకాంత్ జన్మదిన వేడుకలు హనుమాన్ జంక్షన్ టీడీపీ టౌన్ పార్టీ అధ్యక్షులు అట్లూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం చంద్రకాంత్ ఉపాధి హామీ పథకం కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మూల్పూరి సాయి కళ్యాణి, డిసి చైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్, టీడీపీ మండల కార్యదర్శి పుట్టా సురేష్, ఏఎంసి డైరెక్టర్ గార్లపాటి రాజేశ్వరరావు, మండల కార్యనిర్వాహక కార్యదర్శులు కర్ర ప్రసాద్ పాల్, మొవ్వ వేణుగోపాల్, చలసాని శ్రీనువాసు, దయాల రాజీవ్ కాంత్, లింగం శ్రీధర్, జంపన హరికృష్ణ, కొల్లి చందు, కోడె రేవంత్, యార్లగడ్డ సత్యన్నారాయణ, గరికిపాటి వెంకన్న, మిక్కిలినేని మురళి మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సాతులూరులో కాలువ గట్ల విస్తరణను ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్....



**కృత్తివెన్ను,మే 18 (వార్తాప్రభ) :** బంటుమిల్లి మండలం సాతులూరు గ్రామంలో సోమవారం బంటుమిల్లి మెయిన్ పంట కాలువ గట్లు విస్తరణ ( పెద్దవిగా చేసే) కార్యక్రమంలో పాల్గొన్న పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్. ముంపు వరదల సమయంలో గట్లు తెగి పంట పొలాలు మునిగి పోకుండా రైతులు నష్టపోకుండా ముందుచూపుతో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ నిధులను విడుదల చేసి గట్లు పెద్దవి చేయు పనులను ప్రారంభించడం సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీసీ చైర్మన్ బొర్రా కాశి మరియు ఇరిగేషన్ అధికారులు కూటమి నాయకులు రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు....

## కోనేరు చెరువు అభివృద్ధి కి సీల్ టెండర్లు

-ఎంపీడీవో చిన్న రాట్నాలు



**విస్సన్నపేట,మే 18 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో రినోవేషన్ ఆఫ్ ట్రెడిషనల్ వాటర్ బాడీ కోనేరు చెరువు అభివృద్ధి కొరకు ప్రభుత్వం ఆధ్వర్యంలో సీల్ టెండర్లు కోరుచున్నట్లు ఎంపీడీవో చిన్న రాట్నాలు మీడియాకు తెలియజేశారు. సంబంధిత మెటీరియల్ సప్లై చేయుటకు ఆసక్తి కలిగిన సప్లయర్స్ / ఏజెన్సీల నుండి అంచన విలువ 37 09 123 ( మొత్తం పనుల సంఖ్య 6 ) కు ఆసక్తి కలిగిన వారు మే 23వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలు లోపు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు బాక్స్ లో టెండర్ పత్రాలను వేయాలన్నారు. అదే రోజు సీల్డ్ కవర్ లో ఓపెన్ చేస్తామన్నారు.




శాఖ గ్రంథాలయం రాజేంద్రనగర్ నందు సమ్మర్ క్యాంప్ లో భాగంగా గర్ల్స్ హై స్కూల్ రిటైర్డ్ హెచ్ఎం డి. శ్యామ్ గారు విద్యార్థులకు పేపర్ ఫ్లవర్ వాసులు చేయడం నేర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వహకురాలు పి. శాంతి విద్యార్థినీ విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు.

**-గుడివాడ,మే 18 (వార్తాప్రభ) :**

